# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం

కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

గురువారం | 01 మే, 2025 | పేజీలు :08


## తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని వెంటనే
# రైస్ మిల్లులకు తరలించాలి

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**ప్రజాపక్షం/ పెద్దపల్లి ప్రతినిధి :** కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యం తేమ శాతం రాగానే కొనుగోలు చేసి వెంటనే రైస్ మిల్లులకు తరలించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అధికారులకు సూచించారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ధర్మారం మండలంలోని దొంగ తుర్తి, ఖిలా వనపర్తి, శాయం పేట, నంది మేడారం గ్రామాలలో ప్యాక్స్ ద్వారా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను, ఖిలా వనపర్తి గ్రామంలో పల్లె దవాఖాన, నంది మేడారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యం తేమ శాతం వివరాలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ రికార్డు చేయాలని, తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేసి వెంటనే రైస్ మిల్లులకు తరలించాలని సెంటర్ నిర్వాహకులకు ఆదేశాలు జారీ చేశారు. కొనుగోలు చేసిన ధాన్యం సత్వరమే మిల్లులోకి తరలించేందుకు అవసరమైన మేర వాహనాల సంఖ్య పెంచడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. రైస్ మిల్లులు కొనుగోలు కేంద్రాల వద్ద ఎక్కడ హమాలీల కొరత రాకుండా చర్యలు చేపట్టాలని అన్నారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా నాణ్యమైన ధాన్యం కొనుగోలు ప్రక్రియ జిల్లాలో జరగాలని అన్నారు. కొనుగోలు చేసిన ధాన్యానికి వెంటనే చెల్లింపులు పూర్తి చేయాలని అన్నారు. ఖిలా వనపర్తి పల్లె దవాఖానా పరిధిలో గర్భిణీ స్త్రీలకు రెగ్యులర్‌గా ఏ.ఎన్.ఎం.లు చెక్ అప్ నిర్వహించి అవసరమైన టీకాలు వేసుకునేలా చూడాలన్నారు. నంది మేడారం

తరువాయి 2లో



# నకిలీ పత్తి విత్తనాలు అమ్మితే
# కఠిన చర్యలు

### కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే

**ప్రజాపక్షం/ఆసిఫాబాద్ :** రైతులకు నిషేధిత, నకిలీ పత్తి విత్తనాలు విక్రయిస్తే సంబంధిత దుకాణ యజమానులపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే హెచ్చరించారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ డేవిడ్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్ రావులతో కలిసి వ్యవసాయ, రెవెన్యూ, పోలీస్ శాఖల అధికారులు, విత్తనాల విక్రయ డీలర్లతో వానాకాలం సంసిద్ధత, నిషేధిత పత్తి విత్తనాల నియంత్రణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అధికంగా పత్తి సాగు జరుగుతున్నందున రైతులు వానాకాలం సీజన్‌కు సిద్ధమవుతున్న తరుణంలో వారికి కల్తీ, నిషేధిత పత్తి విత్తనాలు ఎట్టి పరిస్థితుల్లోనూ విక్రయించకూడదని స్పష్టం చేశారు. నిబంధనలు ఉల్లంఘించి విక్రయిస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లాలోని విత్తన విక్రయ దుకాణాల యజమానులు ప్రభుత్వం అనుమతించిన, గుర్తింపు పొందిన కంపెనీల విత్తనాలను మాత్రమే రైతులకు విక్రయించాలని, ఈ దిశగా రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. మహారాష్ట్ర సరిహద్దు జిల్లా కావడంతో సరిహద్దు ప్రాంతంలో పోలీస్, రెవెన్యూ, వ్యవసాయ శాఖల అధికారులు సమన్వయంతో విధులు నిర్వహిస్తారని, అక్రమ రవాణా జరగకుండా విస్తృత స్థాయి లో తనిఖీలు చేపడతామని తెలిపారు. ప్రతి రైతు పత్తి విత్తనాలపై అవగాహన కలిగి ఉండాలని, విత్తనాలు విక్రయించే సమయంలో రైతులకు తప్పనిసరిగా రసీదులు అందజేయాలని, మందుల కొరత సృష్టిస్తే చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. డివిజన్ స్థాయిలో పోలీస్, రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారులతో టాస్క్‌ఫోర్స్ కమిటీని ఏర్పాటు చేయ డం ద్వారా నకిలీ, నిషేధిత పత్తి విత్తనాల విక్రయాన్ని పూర్తిగా నియంత్రిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ వ్యవసాయ సంచాలకులు మనోహర్, పోలీస్, రెవెన్యూ, వ్యవసాయ శాఖల అధికారులు, డీలర్లు పాల్గొన్నారు.

# కంప్యూటర్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

### ప్రభుత్వ విద్యార్థులకు సమ్మర్ క్యాంపు ప్రారంభం

**ప్రజాపక్షం/ కరీంనగర్ ప్రతినిధి :** సమ్మర్ క్యాంపులో భాగంగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు కంప్యూటర్ రంగంలో ఇస్తున్న శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. కలెక్టరేట్‌లోని డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ ప్రాంతీయ శిక్షణ కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు సమ్మర్ క్యాంపు శిక్షణ తరగతులను కలెక్టర్ ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలు, హాస్టళ్లలో చదివే విధ్యార్థులు వేసవి సెలవుల్లో విభిన్న రంగాల్లో నైపుణ్యం సాధించాలనే ఉద్దేశ్యంతో ఈశిక్షణ ప్రారంభించినట్లు చెప్పారు. నాలుగు వారాల పాటు జరిగే శిక్ష




ణలో 50 మంది విద్యార్థులకు బేసిక్స్ ఆఫ్ కంప్యూటర్, ఫోటో షాప్ స్కిల్‌లో శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ఉదయం 25 మందికి సాయంత్రం 25 మంది విద్యార్థులకు థియరీతో పాటు ప్రాక్టికల్ ట్రైనింగ్ ఇస్తున్నామని పేర్కొన్నారు. విధ్యార్థులు ఈ అవకాశం సద్వినియోగం చేసుకుని విజయవంతంగా శిక్షణ పూర్తి చేయాలన్నారు. నేటి రోజుల్లో కంప్యూటర్ పరిజ్ఞానం ప్రతి ఉద్యోగానికి తప్పనిసరి అని, కంప్యూటర్ శిక్షణ భవిష్యత్తులో రాణించేందుకు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. ఫోటోషాప్ సృజనాత్మక నైపుణ్యమని, డిజైనింగ్ విజువల్ కమ్యూనికేషన్ రంగాలలో విస్తృతంగా ఉపయోగిస్తున్నారని తెలిపారు. ప్రతి విద్యార్థి ప్రతి రోజూ ఒక పేజీ చేతి వ్రాత ప్రాక్టీస్ చేయాలన్నారు. కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, నెహ్రూ యువ కేంద్ర కో ఆర్డినేటర్, ప్రాంతీయ శిక్షణ కేంద్రం మేనేజర్ రాంబాబు, క్వాలిటీ కో ఆర్డినేటర్ అశోక్ రెడ్డి, కెజిబివి కో ఆర్డినేటర్ కృపారాణి, సంతోష్ పాల్గొన్నారు.



# ఇంటింటి సర్వే

### సర్వేను పర్యవేక్షించిన అదనపు కలెక్టర్

**ప్రజాపక్షం/నిజామాబాద్ అర్బన్ :** ఇందిరమ్మ ఇండ్ల ఇంటింటి సర్వేను నిజామాబాద్ అర్బన్‌లో మునిసిపల్ కమిషనర్ దిలీప్ కుమార్ ఆధ్వర్యంలో న్యాల్‌కల్ రోడ్డు, కోటగల్లిలో దరఖాస్తు దారుల సర్వేను చేపట్టారు. కార్యక్రమాన్ని నిజామాబాద్ అదనపు కలెక్టర్ అంకిత్ అగ్రవాల్ పరిశీలించారు. ఈ సందర్భంగా సర్వేను డివిజన్ 7, డివిజన్ 25లో దరఖాస్తు దారులను కలిసి ఇందిరమ్మ ఇంటి సమగ్ర వివరాలు ఆయా దరఖాస్తు దారుల నుంచి తీసుకున్నారు. కార్యక్రమంలో ఫీల్డ్ ఇన్స్‌పెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# పదిలో బాలికలదే హవా

### 220మంది బాలికలకు 312మంది బాలికలు పాస్

### 183మంది బాలురకు 177మంది పాస్





**ప్రజాపక్షం/ఎడపల్లి :** నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలంలోని పలు గ్రామాలలో పదో తరగతి పరీక్ష ఫలితాల్లో బాలికల హవా కొనసాగింది. ఎడపల్లి మండలంలో మూడు స్కూళ్లలో తప్ప మిగతా అన్నీ పాఠశాలల్లో పదో తరగతి ఫలితల్లో బాలికలదే హహ కనబడింది. బుధవారం వెలువడిన పది పరీక్ష ఫలితాల్లో మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో 96.52 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఇన్‌ఛార్జి విద్యాశాఖ అధికారి శివలింగ్ గాలప్ప తెలిపారు. గత ఏడు పరీక్ష ఫలితాల లాగే ఈ ఏడు బాలికలే ముందంజలో ఉండి మండల టాపర్లుగా నిలిచారు. మహాత్మ జ్యోతిబా పూలే బాలుర గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థి అఖిల్ 569మార్కులు సాధించి మండలంలో మొదటి స్థానంలో నిలవగా, తెలంగాణ రాష్ట్ర బాలికల గురుకుల

తరువాయి 2లో



# ఘనంగా బసవేశ్వర జయంతి వేడుకలు

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** జిల్లా కలెక్టరేట్‌లో బుధవారం బసవేశ్వర జయంతి వేడుకలు అధికారికంగా ఘనంగా నిర్వహించారు.కలెక్టరేట సమావేశ మందిరంలో జరిగిన ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్(రెవెన్యూ) కిషోర్ కుమార్,అధికారులు బసవేశ్వర మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ బసవేశ్వర మహారాజ్ నాటి కాలంలోనే సమాజంలో అసమానతలను తొలగించి సమానత్వాన్ని నెలకొల్పేందుకు నిరంతరం కృషి చేశారన్నారు. మహిళల హక్కుల కోసం పోరాడిన విప్లవాత్మక నాయకుడుగా ఆయనను కొనియాడారు. ప్రతి ఒక్కరూ బసవేశ్వర ఆలోచనలు,విలువలను అనుసరించాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ అధికారి శ్రీనివాస్,సీపీఓ జీవరత్నం,ఎస్సి కార్పొరేషన్ ఈ డి శంకర్,పరిశ్రమల మేనేజర్ నరసింహారెడ్డి,అధికారులు,వీరశైవ లింగాయత్ ప్రతినిధులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ అమలు

### జిల్లా ఎస్‌పి డివి శ్రీనివాసరావు

**ప్రజాపక్షం/ఆసిఫాబాద్ :** కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా వ్యాప్తంగా శాంతిభద్రతల దృష్ట్యా, ప్రశాంత వాతావరణ పరిస్థితులను కొనసాగించడానికి ఏప్రిల్ 30 నుండి మే 31 వ తేది వరకు 30 పోలీస్ యాక్ట్ అమల్లో ఉంటుందని జిల్లా ఎస్‌పి శ్రీనివాసరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 30 పోలీస్ యాక్ట్ అమల్లో ఉన్నందున జిల్లాలో డిఎస్‌పి ఆపై పోలీస్ ఉన్నతాధికారుల నుండి ముందస్తు అనుమతి లేకుండా ఎలాంటి ప్రజా సమావేశాలు, ఊరేగింపులు, రాస్తారోకో, ధర్నాలు, బహిరంగ సభలు నిర్వహించొద్దని తెలిపారు.

## మెడికవర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత హెల్త్ క్యాంపు



**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :** మెడికవర్ హాస్పిటల్ నిజామాబాద్ ఆధ్వర్యంలో ధర్పల్లి మండలం వాడీ గ్రామంలో ఉచిత హెల్త్ క్యాంపు నిర్వహించినట్లు డాక్టర్ సాత్విక్ ఎంబిబిఎస్ తెలిపారు. గ్రామస్థాయిలో సేవలు అందించాలనే ముఖ్య ఉద్దేశ్యంతో బుధవారం వాడీ గ్రామంలో క్యాంపు నిర్వహించినట్లు తెలిపారు. బీపీ, షుగర్, ఈసీజీ లాంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశామని తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఇలియాస్, గ్రామ అధ్యక్షులు రవిరెడ్డి, సురేష్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## కులగణనపై హర్షం వ్యక్తం చేసిన బీసీటీయు

**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :** కేంద్ర కేబినెట్ త్వరలోనే జనాభా లెక్కలతో పాటు కులగణన చేపట్టాలని తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతి స్తున్నామని బీసీ, ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు మాడవేడి వినోద్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. దాదాపు రెండు సంవత్సరాలుగా జనగణనలో బీసీ గణను చేపట్టాలని బీసీయుటీ ఆధ్వర్యంలో అనేక పోరాటాలు చేశామని, ఇప్పటికైనా బీసీలకు జనగణన తర్వాత జనాభా దామాషా ప్రకారం విద్యా ఉద్యోగాలు రిజర్వేషన్లు కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## పదో తరగతి ఫలితాల్లో గురుకుల విద్యార్థుల ప్రభంజనం

**ప్రజాపక్షం/ బోథ్:** బోథ్ మండలంలో గురుకుల విద్యార్థులు 100 శాతం ఫలితాలు సాధించారు. మండల టాపర్‌గా నిలిచారు. పదో తరగతి ఫలితాల్లో గురుకుల విద్యార్థులు పి. తన్విత 575, టి. రిషిక 575, సిహెచ్. వర్ష 568, కె. సంజన 567, సిహెచ్ స్పందన 566, డి. అంజలి 566 గురుకుల ప్రిన్సిపల్ జీ సంగీత విద్యార్థులకు అభినందించారు. 11 సంవత్సరాలుగా గురుకుల పాఠశాల 100 శాతం రిజల్ట్ రావడం ఎంతో సంతోషమని తెలిపారు.

## గుండ్ల చెరువు తూములను పరిశీలించిన వినయ్ రెడ్డి



**ప్రజాపక్షం / ఆర్మూర్ :** మునిసిపల్ కేంద్రంలోని మున్నూరు కాపు మూడు పంథాలు కాశి హనుమాన్ పంథా, గురడి కాపు పంథా, కాపెల్లి పంథా రైతులు నిన్న ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి పొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డిని కలిసి ఆర్మూర్ పట్టణంలోని గుండ్ల చెరువులోగల మూడు తూముల షట్టర్లు పని చేయక పంటలకు నీరు అందక వేసంగి కాలంలో వేసే పంట రాక రైతులు నష్టపోయారని చెప్పడంతో వచ్చే వర్షాకాలం కోసం తూము షట్టర్లను మరమ్మత్తు చేసి సుమారు 400 ఎకరాల ఆయకట్టుకు నీరు అందించాలని రైతులు కోరారు. దీనికి వినయ్ కుమార్ రెడ్డి వెంటనే సంబంధిత ఇరిగేషన్ అధికారులతో మాట్లాడి బుధవారం వారిని ఉదయం పిలిపించి మూడు తూముల కట్ట చివరన గల చిన్న బ్రిడ్జ్ నిర్మాణానికి ఎస్టిమేట్ వేయాలని సంబంధిత ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కలిసి తూములకు బ్రిడ్జ్ నిర్మాణానికి నిధులు వెంటనే మంజూరు చేయిస్తానని రైతులకు భరోసా ఇచ్చారు. మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి గత ప్రభుత్వంలో గుండ్ల చెరువు కింద ఉన్న రైతుల బాదలు పట్టించుకోకపోవడం వల్లే ఈరోజు ఈ పరిస్తితి ఏర్పడిందని వినయ్‌రెడ్డి అన్నారు. సుమారు 400 ఎకరాల పంట భూమికి ప్రతి సంవత్సరం రైతులు పంటలు పండించలేక నష్టపోతున్నారు. అలాగే అభివృద్ధి పేరుతో మినీ ట్యాంక్ బండ్ నిర్మాణం మూడు కోట్ల నిధులతో అభివృద్ధి అని చెప్పి ఎక్కడ కూడా అభివృద్ధి చేయలేదు. తూముల నుండి వచ్చే నీరు పోవడానికి కాలువలను చిన్నగా నిర్మించడం వల్ల తూము నుండి వచ్చే నీరు కాలువలపై నుండి పారడం వల్ల రైతు సోదరులు నష్టపోతున్నారని వారు తెలిపారు.

## సుధాకర్ చారికి శ్రీకాంత చారీ మోమోరియల్ అవార్డు ప్రధానం



**ప్రజాపక్షం/బోధన్ :** తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలక భూమిక పోషించినందున తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో నింగి నేల మేము సైతం ఆధ్వర్యంలో హైదరాబాద్ మల్లారెడ్డి గార్డెన్‌లో శ్రీకాంత చారి మెమోరియల్ అవార్డులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమ కారుడు, జేఏసీ నాయకుడు బోధన్ పట్టణానికి చెందిన మారోజు సుధాకర్ చారికి శ్రీకాంత చారి తల్లి శంకరమ్మ, తెలంగాణ తొలి శాసన సభాపతి సిరికొండ మధుసూధనా చారి నిర్వహకులు దరువు అంజన్న, అరుణ గారల చేతుల మీదుగా శ్రీకాంత చారీ మోమోరియల్ అవార్డు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా మారోజు సుధాకర్ చారి మాట్లాడుతూ.. ఈ అవార్డును అందుకోవడం చాలా సంతోషంగా ఉద్యమ గుర్తులను యాది చేసుకున్నట్లు ఉందన్నారు. ఈ అవార్డు తనకు మరింత బాధ్యతను పెంచిందని పేర్కొన్నారు. ప్రభుత్వం ఉద్యమ కారులకు హృదయపూర్వక ధన్యవాదములు తెలిపారు. ప్రతి ఉద్యమాన్ని ప్రజలకు చేరవేసిన పత్రిక మీడియా సోదరులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని వెంటనే రైస్ మిల్లులకు తరలించాలి

(మొదటి పేజీ తరువాయి)

ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏ.ఎన్.సి రిజిస్ట్రేషన్ పరిశీలించి, ప్రతి గర్భిణీ స్త్రీ తప్పనిసరిగా రిజిస్టర్ అయ్యేలా చూడాలని అన్నారు. ఎన్.సి.డి సర్వే పకడ్బందీగా నిర్వహించి బీపీ, మధుమేహం వ్యాధి గ్రస్తులను గుర్తించి వారికి అవసరమైన మందులు పంపిణీ చేయాలని అన్నారు.ఆస్పత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ వైద్య అధికారులకు సూచించారు. అనంతరం నూతనంగా నిర్మాణంలో ఉన్న కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను పరిశీలించి మిగిలి ఉన్న పెండింగ్ పనులు సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం బంజెరూ పల్లి గ్రామంలో పైలెట్ ప్రాజెక్టు కింద మంజూరు చేసిన 71 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిని కలెక్టర్ పరిశీలించారు. ప్రభుత్వం అందించిన ఆర్థిక సహాయంతో నాణ్యమైన ఇందిరమ్మ ఇండ్లను నిర్మించుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ నిబంధనలు ప్రకారం 400 ఫీట్లకు తక్కువ కాకుండా 600 ఫీట్ల లోపు ఇండ్ల నిర్మాణంలో 4 విడతలలో ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయం విడుదల చేయడం జరుగుతుందని,పనులు ప్రారంభించనీ లబ్ధిదారులను వెంటనే పనులు ప్రారంభించాలని అన్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట పీడీ .హౌసింగ్ రాజేశ్వర్ , తహసిల్దార్ వకీల్ , వైద్యులు డాక్టర్ అనుదీప్, సుష్మిత,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## దాడిని ఖండించిన వైద్యులు





**ప్రజాపక్షం / ఆర్మూర్ :** పెద్దపల్లి జిల్లా వైద్యాధికారిని డాక్టర్ అన్న ప్రసన్నపై కొందరు రౌడీలు దౌర్జన్యం చేయడాన్ని రాష్ట్ర తెలంగాణ ప్రభుత్వ వైద్యుల సంఘం స్టేట్ సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కమిటి మెంబర్ డాక్టర్ నాగరాజు, జిల్లా జాయింట్ సెక్రెటరీ డాక్టర్ రమేష్‌లు తీవ్రంగా ఖండిస్తు ఒక ప్రకటన విడుదల చేశారు. విధి నిర్వహణలో భాగంగా ప్రయివేటు ఆసుపత్రిలో తనిఖీలు చేసి చట్ట విరుద్దంగా ఉన్న స్కానింగ్ మిషన్‌ను సీజ్ చేసిన ఘటనలో ఈ దౌర్జన్యానికి పాల్పడడం సిగ్గుచేటన్నారు. విధులకు ఆటంకం కలిగించిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. దౌర్జన్యం చేసిన వ్యక్తులు మానవతా విలువలు మరిచి ఒక గౌరవప్రదమైన వృత్తిలో ఉన్న మహిళా డాక్టర్ అని చూడకుండా దౌర్జన్యంగా వ్యవహరించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఇటువంటి దౌర్జన్యాలను మానుకోకపోతే చట్టపరమైన చర్యలకు వెనుకాడబోమని హెచ్చరించారు.

## పదిలో బాలికలదే హవా

(మొదటి పేజీ తరువాయి)

పాఠశాలకు చెందిన దాసరి ఆదిత్య 566మార్కులు సాధించి మండలంలో తృతీయ స్థానంలో నిలవగా, 561మార్కులతో దివ్య, శ్రీనిధిలు నాల్గవ స్థానాల్లో నిలిచారు. జడ్పీహెచ్ఎస్ జాన్కంపేట్‌కు చెందిన యూ రసజ్ఞ విద్యార్థిని 542మార్కులు సాధించి మండలంలో ఐదవ స్థానంలో నిలిచారు. ఈ సందర్భంగా ఎంఈఓ శివలింగ్ గాలప్ప మాట్లాడుతూ.. మండలంలో మొత్తం 403మంది విద్యార్థులు పరీక్షలు వ్రాయగా 389మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారన్నారు. మండలంలో 13పాఠశాలలకు గాను నాలుగు పాఠశాలలు వందశాతం ఉత్తీర్ణత సాధించాయని, తెలంగాణ రాష్ట్ర బాలికల గురుకుల పాఠశాల 100శాతం పోచారం, జాన్కంపేట్, కుర్నాపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. జైతాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వందశాతం ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. జైతాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 24మంది విద్యార్థులకు గాను 23మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి 95.83శాతం ఉత్తీర్ణత సాధించిందని, నెహ్రూ నగర్ ఉర్దూ మీడియంలో 33మంది విద్యార్థులకు గాను 32మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి 96.96శాతం ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. కేజీబీవీ, మంగళ్‌పహాడ్ జడ్పీహెచ్ఎస్ స్కూళ్లలో 80శాతం ఉత్తీర్ణత సాధించగా, మిగతా పాఠశాలల్లో 90శాతం కు పైగా విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. తల్లిదండ్రుల ప్రోత్సహం, ఉపాధ్యాయుల శ్రమ, విద్యార్థుల కృషి వల్లే మంచి ఫలితాలు సాధించగలిగామన్నారు.

## మే డేను ఘనంగా నిర్వహిస్తాం

**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :** ప్రపంచ కార్మిక దినోత్సవం మేడేను ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తామని ఎఐటియుసి ఆటో యూనియన్ నాయకులు హన్మాండ్లు అన్నారు. బుధవారం నగరంలోని బోధన్ బస్టాండ్ ఆటో అడ్డా యూనియన్ ఆధ్వర్యంలో ఎఐటియుసికి సంబంధించిన మే డే పోస్టర్లను ఆవిష్కరించి మాట్లాడారు. ప్రపంచ కార్మిక దినోత్సవం మే డేను ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తామని రాష్ట్ర ప్రభుత్వం ఆటో కార్మికులను ఆదుకోవాలని ఎన్నికల హామీలో భాగంగా 12 వేలు కార్మికులకు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో బోధన్ బస్టాండ్ అడ్డా అధ్యక్షులు అజీస్, నాయకులు ఇమ్రాన్, గంగాధర్, మోహన్, జలీల్ పాల్గొన్నారు.

## పదో తరగతి ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల హవా

**ప్రజాపక్షం/కాగజ్‌నగర్ :** పదో తరగతి ఫలితాల్లో కాగజ్‌నగర్ మండల ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ఈ మేరకు మండల విద్యాధికారి వాసాల ప్రభాకర్ బుధవారం వివరాలు వెల్లడించారు. మండలంలోని 16 ప్రభుత్వ పాఠశాలలకు చెందిన 579 మంది విద్యార్థులకు 364 మంది ఉత్తీర్ణత సాధించి 63శాతం ఉత్తీర్ణతలో నిలిచారని, మండలంలో కెజిబివి పాఠశాల 89శాతం ఉత్తీర్ణతతో ప్రథమ స్థానంలో నిలిచిందని ఆయన పేర్కొన్నారు. ఈ పాఠశాలలో 38 మంది విద్యార్థులకు గాను 34 మంది పాసయ్యారని, జెడ్‌పిఎస్ఎస్ గజ్జిగూడ పాఠశాల 80శాతం ఉత్తీర్ణతతో ద్వితీయ స్థానంలో నిలిచిందని, పాఠశాలలో 5 మంది విద్యార్థులకు 4 గురు ఉత్తీర్ణులయ్యారన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెట్రోల్ పంప్‌కు చెందిన విద్యార్థిని రింశ తబస్సుమ్ 600 మార్కులకు 551 మార్కులు సాధించి మండలంలో టాపర్‌గా నిలిచిందని తెలిపారు. కెజిబివి విద్యార్థిని షిండే నందిని 527 మార్కులతో ద్వితీయ స్థానం దక్కించుకుందని, ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను మండల విద్యాధికారి వాసాల ప్రభాకర్ ప్రత్యేకంగా అభినందించారు.

## నిర్మల్ భాష్యంలో అద్భుత ఫలితాలు

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** నిర్మల్ పట్టణంలోని భాష్యం ఉన్నత పాఠశాల,ప్రియదర్శిని నగర్ విద్యార్థులు మొదటి బ్యాచ్ తోనే అద్భుత ఫలితాలు సృష్టించారు.ఇందులో 572 మార్కులతో అక్షర మొదటి స్థానంలో నిలిచింది.జాగృతి 560,అమృతలక్ష్మి 555, హర్షిని 544, భవ్య 539, నిహాంత్ 531,లాస్య 526,విజయ్ 511 మార్కులు సాధించారు.100 శాతం ఉత్తీర్ణతతో మొత్తం 20 విద్యార్థులలో 8 మంది 500 పైగా మార్కులు సాధించారని ఒక ప్రకటనలో తెలిపారు.ఇందులో భాగంగా పాఠశాల ప్రెసిడెంట్ పూంద్రు సుధాకర్ రెడ్డి, డైరెక్టర్ ప్రియా కపిల్,కరస్పాండెంట్ కౌశిక్,ప్రిన్సిపల్ ప్రశాంత్ లు విద్యార్థులను,ఉపాధ్యాయులను అభినందించారు.



## కాండ్లి గ్రామంలో ధాన్యం కొనుగోలు

**ప్రజాపక్షం/లోకేశ్వరం :** కాండ్లి గ్రామంలోని ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యపు కేంద్రాన్ని పిఎసిఎస్ చైర్మన్ రత్నాకర్ రావు ఏపిఎం మల్లేష్ రైతుల సమక్షంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏపీఎం మల్లేష్, పిఎసిఎస్ చైర్మన్ మాట్లాడుతూ ఏ గ్రేడ్ వరి ధాన్యానికి 2320, బి గ్రేడ్ ధాన్యానికి 2300 ధర ప్రభుత్వం కల్పిస్తుందని దళారులను నమ్మి రైతులు మోసపోవద్దని కొనుగోలు కేంద్రాలను ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే రైతులకు ఇబ్బందులు కలగకుండా సౌకర్యాలు కల్పించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐకెపి మహిళలు రైతులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ విగ్రహ ప్రతిష్టాపన



**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ :** నిర్మల్ రూరల్ మండలం ఎల్లారెడ్డి పేట్ గ్రామంలో శ్రీ రాజ రాజేశ్వర స్వామి ఆలయ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ముందుగా ఆలయ అర్చకులు ఎమ్మెల్యేని పూర్ణ కుంభ హారతితో స్వాగతం పలికారు. అనంతరం ఆలయం ప్రారంభానికి శంకుస్థాపన చేసి, ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితులు తీర్థ ప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు జమాల్, అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, జిల్లా కౌన్సిల్ మెంబర్ అనిల్, ఒడిసెల అర్జున్, మనోజ్, ఆకుల కార్తీక్, ప్రవీణ్, మహేస్, గణేష్, మురళి, భీమేష్, ముత్యం, అర్జున్, సాయ రెడ్డితో పాటు తదితరులు పాల్గొన్నారు.

# కెజిబివి సమ్మర్ క్యాంపు విజయవంతం కావాలి

### జిల్లా విద్యాశాఖ అధికారి యాదయ్య



**ప్రజాపక్షం/నస్పూర్ :** జిల్లాలో మే 3వ తేదీ నుంచి కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల (కెజిబివి) విద్యార్థినుల కోసం నిర్వహించనున్న సమ్మర్ క్యాంపులను విజయవంతంగా నిర్వహించాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్.యాదయ్య కోరారు. బుధవారం జిల్లా డిసిఇబి కార్యాలయంలో కెజిబివి స్పెషల్ ఆఫీసర్లతో సమ్మర్ క్యాంపు నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఇఒ మాట్లాడుతూ సమ్మర్ క్యాంపును కస్తూర్బా బాలిక విద్యాలయం నస్పూర్‌లో విజయవంతంగా నిర్వహించాలని, ప్రతి కెజిబివి నుంచి విద్యార్థులను క్యాంపునకు పంపించాలని స్పెషల్ ఆఫీసర్లను ఆదేశించారు. సమ్మర్ క్యాంపులో విద్యార్థినులకు పెయింటింగ్, డాన్స్, స్పోకెన్ ఇంగ్లీష్, స్పీడ్ మ్యాథమెటిక్స్, కంప్యూటర్ మెలకువలు, ఆటలు యోగాలో శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్టోరియల్ అధికారులు యశోదర, చౌదరి, సత్యనారాయణ మూర్తి స్పెషల్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

## కార్మిక సంఘాల సహకారం సంస్థకు కీలకం

### జిఎం దేవేందర్



**ప్రజాపక్షం/మందమర్రి :** సింగరేణి సంస్థ అభివృద్ధిలో కార్మిక సంఘాల సహకారం ఎంతో కీలకమైనదని మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ జి.దేవేందర్ స్పష్టం చేశారు. బుధవారం జిఎం కార్యాలయంలో ఎఐటియుసి యూనియన్‌తో జరిగిన ఐదో నిర్మాణాత్మక సమావేశంలో ఆయన మాట్లాడారు. గుర్తింపు సంఘం ఎఐటియుసి నాయకులతో జరిగిన ఈ సమావేశంలో జిఎం దేవేందర్ సంస్థ అభివృద్ధి, ఉత్పత్తి, ఉత్పాదకతలో కార్మిక సంఘాల పాత్రను కొనియాడారు. సింగరేణి ఉద్యోగుల సంక్షేమానికి సంస్థ అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని ఆయన పునరుద్ఘాటించారు. నాలుగో నిర్మాణాత్మక సమావేశంలో చర్చించిన అంశాల పురోగతిని సమీక్షించడంతో పాటు, ఎఐటియుసి నాయకులు లేవనెత్తిన సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో మందమర్రి బ్రాంచ్ సెక్రటరీ శైలేంద్ర సత్యనారాయణ, ఎఐటియుసి సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ వెంకటస్వామి, బెల్లంపల్లి బ్రాంచ్ సెక్రటరీ దాగం మల్లేష్, జిఎం కార్యాలయ అధికారులు ఎస్ఓటు జిఎం విజయ ప్రసాద్, పర్సనల్ మేనేజర్ ఎస్. శ్యాంసుందర్, డిజిఎం ఐఇడి రాజన్న, డిజిఎం ఈ అండ్ ఎం వెంకటరమణ, కెకె గ్రూప్ ఏజెంట్ రాంబాబు, సివిల్ ఎస్ఈ రాము, ఆర్‌కెపి ఏరియా హాస్పిటల్ డివైసిఎంఓ ప్రసన్నకుమార్, సెక్యూరిటీ ఆఫీసర్ రవి పాల్గొన్నారు.

## ఆర్జీయూకేటీ అధ్యాపకుల నిరవధిక సమ్మె విరమణ



**ప్రజాపక్షం/బైంసా :** ఆర్జీయూకేటీ బాసర ఒప్పంద అధ్యాపకులు నిరవధిక సమ్మెను విరమించారు.ఆర్జీయూకేటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ గోవర్ధన్ అధ్యాపకులతో సమావేశమై మాట్లాడుతూ ప్రభుత్వం సానుకూల దృక్పథంతో ఉందని,తమ సమస్యలు పరిష్కారయ్యే దిశగా ఆలోచిస్తుందని తెలిపారు.ఒప్పంద అధ్యాపకులకు ఏ విధంగానైనా న్యాయం చేయాలని చూస్తుందని వెల్లడించారు. అధ్యాపకులు మాట్లాడుతూ గత పది రోజుల నుండి వివిధ రూపాల్లో నిరసనలు ప్రజా ప్రభుత్వం దృష్టి సారించే విధంగా చేసామని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి మా సమస్యల పట్ల సానుకూలంగా స్పందించినందుకు నిరవధిక సమ్మెను విరమిస్తున్నామని తెలిపారు. నిరవధిక సమ్మె పట్ల స్పందించి, విరమించు కోవాలని సూచించిన వీసీ ప్రొఫెసర్ గోవర్ధన్, ఓఎస్‌డి ప్రొఫెసర్ మురళీధర్షన్, ఏవో రణధీర్ సాగి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు సమ్మె కాలంలో తమ అమూల్యమైన సమయాన్ని వెచ్చించి,సహకరించిన మీడియా మిత్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాము, ఈ కార్యక్రమంలో డాక్టర్ మధుసూదన్, సతీష్ కుమార్ మంద, మధుసూదన్ రెడ్డి, డాక్టర్ విజయ్ కుమార్, శ్రీనివాస్, డాక్టర్ బాలకృష్ణ,డాక్టర్ రమాదేవి, వసంత్ బాబు, ప్రభాకర్ రావు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## పదవీ విరమణ పొందిన కార్మికునికి ఘన సన్మానం

**ప్రజాపక్షం/కాసిపేట :** మందమర్రి ఏరియాలోని కాసిపేట ఒకటవ గనిలో పంప్ ఆపరేటర్‌గా విధులు నిర్వహించి పదవీ విరమణ పొందిన ఎ. సత్తయ్యకు బుధవారం కాసిపేట 1వ గని ఆవరణలో ఘనంగా సన్మానం జరిగింది. గని మేనేజర్ భూ శంకరయ్య, యూనియన్ నాయకులు, వివిధ విభాగాల ఉద్యోగులు, కార్మికులు, కుటుంబ సభ్యులు ఆయనను పూలమాలలు శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా గని మేనేజర్ మాట్లాడుతూ కార్మికుడు సత్తయ్య 42 సంవత్సరాలు కంపెనీలో సుదీర్ఘకాలం సేవలు అందించి ఆరోగ్యంగా పదవీ విరమణ పొందడం అభినందనీయమన్నారు. ఆయన యొక్క పదవీ విరమణ జీవితం కుటుంబ సభ్యులతో ఆయురారోగ్యాలతో సంతోషంగా గడవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి బ్రాంచ్ సెక్రటరీ దాగం మల్లేష్, ఫిట్ సెక్రెటరీ మినుగు లక్ష్మీనారాయణ, ఆడెపు రవీందర్, ఐఎన్‌టియుసి కేంద్ర ప్రచార కార్యదర్శి బన్న లక్ష్మందాస్ తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అప్రమత్తత అవసరం




**ప్రజాపక్షం/కుంటాల :** తక్కువ పెట్టుబడి ఎక్కువ ఆదాయం ఆశ జూపి ఆర్థిక నేరాలకు పాల్పడే వారి పట్ల ప్రజలు అప్రమత్తంగా వ్యవహరించాలని బైంసా ఏఎస్పీ అవినాష్ కుమార్,రూరల్ సిఐ నైలు సూచించారు.బుధవారం మండలంలోని ఓల గ్రామంలో జిల్లా ఎస్పీ జానకి షర్మిల ఆదేశాల మేరకు మహిళ నారి శక్తి కార్యక్రమంలో భాగంగా మహిళలకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు.దుకాణాల భద్రత, ప్రజల సంరక్షణకు వ్యాపారులు కనపడేలా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు.గొడవలు రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తే కేసులు పెడుతామని, ప్రజలు అంత ప్రశాంతంగా జీవించాలన్నారు.సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండి ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని, ఏదైనా సమస్య ఎదురైనప్పుడు పోలీసుల సాయం పొందాల్సి వస్తే, వెంటనే డయల్ 100కు కాల్ చేయాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో కుంటాల పోలీస్ స్టేషన్ ఎస్సై అశోక్, పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# స్కూల్‌లో సామూహిక అక్షరభ్యాసాలు



**ప్రజాపక్షం/లోకేశ్వరం :** నిర్మల్ జిల్లా లోకేశ్వరం మండల కేంద్రంలో శివాలయం సమీపాన గల నారాయణ మెమోరియల్ స్కూల్ ప్రారంభం సందర్భంగా నూతన విద్యార్థులకు సామూహిక అక్షర భ్యాస కార్యక్రమం వైష్ణవ అర్చక పురోహితుడు నరసింహస్వామి ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సామూహిక అక్షరభ్యాస కార్యక్రమంలో నూతన విద్యార్థులకు అక్షర భ్యాసం నిర్వహించి, అనంతరం పలకలు, బలపాలు అందించారు. డైరెక్టర్ ప్రిన్సిపాల్ పాతర్ల నారాయణ ఆధ్వర్యంలో ఉచిత అడ్మిషన్లు స్వీకరించడం జరిగింది, నాణ్యమైన విద్య అందించడమే తమ లక్ష్యం అని ఈ సందర్భంగా ఆయన అన్నారు. అలాగే అక్షయ తృతీయ రోజు అక్షరాభ్యాసం నిర్వహించడం వల్ల చదువుతోపాటు, స్థిర లక్ష్మి కూడా వస్తుందని ఈ సందర్భంగా అర్చక పురోహితుడు తెలియజేశాడు. సామూహిక అక్షర భ్యాస కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పాతర్ల నారాయణ, మురళి, గజేందర్, వనిత, విద్యార్థులు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## ఉచిత మెగా వైద్య శిబిరం




**ప్రజాపక్షం /శ్రీరాంపూర్ :** నస్పూర్, శ్రీరాంపూర్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో, కరీంనగర్‌లోని రేనీ హాస్పిటల్ సహకారంతో జిల్లా ప్రజల కోసం ఉచిత మెగా వైద్య శిబిరం మే 4న ఏర్పాటు చేయనున్నట్లు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు భూపతి రవి, హాస్పిటల్ జనరల్ మేనేజర్ బంగారి పవన్ తెలిపారు. బుధవారం ఉచిత వైద్య శిబిరం కర పత్రాలను ప్రెస్ క్లబ్‌లో ఆవిష్కరించి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు ప్రముఖ వైద్యులచే ఎమర్జెన్సీ సేవలు, క్రిటికల్ కేర్, కార్డియాలజీ, పల్మనాలజీ, జనరల్ మెడిసిన్, ఆర్థోపెడిక్, న్యూరాలజీ, గైనకాలజీ, యూరాలజీ వైద్య సేవలు అందుబాటులో ఉంటాయని చెప్పారు. బిపి, జిఆర్‌బిఎస్, బిఎంఐ, ఇసిజి, 2డి ఎకో వంటి ఖరీదైన పరీక్షలను ఉచితంగా నిర్వహిస్తామని పేర్కొన్నారు. అనంతరం ఉచితంగా మందులు అందజేస్తామని, జిల్లా ప్రజలు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. మెగా వైద్య శిబిరానికి ముఖ్య అతిథులుగా నియోజకవర్గ ఎంఎల్‌ఎ కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, కలెక్టర్ కుమార్ దీపక్, డిసిపి ఏ భాస్కర్, ఏరియా జిఎం ఎం శ్రీనివాస్ హాజరవుతారని వారు వెల్లడించారు.

ఈ కార్యక్రమంలో రేనీ హాస్పిటల్ ఎగ్జిక్యూటివ్ అభిలాష్ రెడ్డి, మెడికల్ క్యాంప్ కో ఆర్డినేటర్ పుల్లూరు సుధాకర్, మెడిలైఫ్ హాస్పిటల్ ప్రతినిధులు శంకర్, కాసిం, ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు భాస్కరి రాజేష్, కోశాధికారి కె నారాయణ రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ క్యాతం రాజేష్, జాయింట్ సెక్రటరీ మల్లేష్, ఇసి నెంబర్ తలారి సమ్మయ్య, డిస్ప్లెనరి కన్వీనర్ రవికుమార్, బి రాజ్ కుమార్, నరేందర్, కుమ్మరి సతీష్ పాల్గొన్నారు.

## పది ఫలితాలలో ఆదర్శ పాఠశాల విద్యార్థుల ప్రభంజనం

**ప్రజాపక్షం/కుంటాల :** మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల విద్యార్థులు పదవ తరగతి పరీక్ష ఫలితాలలో ప్రభంజనం సృష్టించారని ప్రధానోపాధ్యాయులు కాసు నవీన్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా పాఠశాలలో విగ్నేష్ 572, డి.సుప్రజ 570,గజానంద్ 560, మార్కులు సాధించారని తెలిపారు. అంతేకాకుండా దీంతో మా పాఠశాల 100 శాతం ఉత్తీర్ణత సాధించడం జరిగిందన్నారు. ప్రతిభ కనభరిచిన విద్యార్థులకు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బంది అభినందించారు.

## ఎల్ఆర్ఎస్ - 2020, 25 శాతం రిబేట్ మూడురోజులు వరకు పొడిగింపు

**ప్రజాపక్షం / నిజామాబాద్ అర్బన్ :** ఎల్ఆర్ఎస్ 2020 అనుగుణంగా ఎవరైతే ముందస్తు వెయ్యి రూపాయలు కట్టి తమ స్థలాలను రెగ్యులర్ చేసుకునే స్కీం కింద తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న 25 శాతం రిబేటును మే మూడో తేదీ వరకు పొడిగించినట్టు నిజామాబాద్ మునిసిపల్ కమిషనర్ దిలీప్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇట్టి పొడిగింపునకు సంబంధించి మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ శాఖ ఉత్తర్వుల అనుగుణంగా జారీచేశారు. ఎల్ఆర్ఎస్ 25 శాతం రిబేట్ పొందే అవకాశం ఏప్రిల్ 30తో ముగియగా మునిసిపల్ శాఖ మే 3వ తేదీ వరకు పెంచి రాష్ట్ర ప్రజలకు అవకాశం కల్పించింది. కావున జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మునిసిపల్ కమిషనర్ దిలీప్ కుమార్ ప్రకటనలో కోరారు.

## 96 శాతం ఉత్తీర్ణత సాధించిన చేపూర్ జడ్పిహెచ్ఎస్ విద్యార్థులు



**ప్రజాపక్షం / ఆర్మూర్ :** 10వ తరగతి వార్షిక పరీక్ష ఫలితాల్లో మండలంలోని చేపూర్ ప్రభుత్వ పాఠశాలకు చెందిన పలువురు విద్యార్థులు అత్యుత్తమ ప్రతిబ కనబరిచారు. ఉన్నత పాశాలకు చెందిన కొండవీటి సన్నిహిత 600 మార్కులకు గాను 539 మార్కులు సాధించి పాఠశాల టాపర్గా నిలిచారు. అదేవిధంగా పాఠశాలలో 25 మంది పరీక్ష రాయగా 24 మంది ఉత్తీర్ణత సాధించారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు చేతనకుమారి తెలిపారు. 500 పైగా మార్కులు సాధించిన వారు ఆరుగురు విద్యార్థులు ఉన్నారని వారికి ఫలితాలు వెలువడిన వెంటనే శాలువాతో ఘనంగా సన్మానించారని ఆమె తెలిపారు. మొత్తం 96 శాతం వచ్చినట్టు ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుడు సంగం అశోక్, చంద్రకళ, గంగాదర్, మహేందర్, వినోద్ కుమార్, సౌడ రవి తదితరులు పాల్గొన్నారు. ఆర్మూర్ మండల కాంగ్రెస్ పార్టీ అద్యక్షుడు సురకంటి చిన్నారెడ్డి విద్యార్థులను, పాఠశాల ఉపాధ్యాయ బృందాన్ని మనస్పూర్తిగా అభినందించారు.

## నారి శక్తి ప్రోగ్రాంలో మహిళా పోలిస్ పెట్రోలింగ్ తో పాటు అవేర్నెస్ కార్యక్రమాలు..





**పజాపక్షం/నిర్మల్ టౌన్ :** ప్రతి బుదవారం రోజు నారి శక్తి పోగ్రాం లో బాగంగా ఈ రోజు అన్ని పోలీస్ స్టేషన్ల పరిదిలో మహిళ పోలీస్ సిబ్బంది పెట్రోలింగ్ డ్యూటీ తో పాటు సైబర్ మోసాలు,ట్రాఫిక్ నియమాలు,మైనర్ డ్రైవింగ్ వల్ల దుష్పలితాలు,మద్యం తాగి వాహనాలు నడపటం వాళ్ళ సంభవించే ప్రమాదాలు వాటికి కారకుల పైన తీసుకునే చట్ట పరమైన చర్యలమీద అవేర్నెస్ కార్యక్రమాలు చేపట్టటం జరిగిందని,ముఖ్యంగా గ్రామాల్లో తిరిగి గ్రామ ముఖ్యులను కలసి శాంతి భద్రత సమస్యలను కనుక్కోవటం జరిగింది.వారితో మాట్లాడి గ్రామాల్లో కొత్తవారు కనిపిస్తే వెంటనే 100 కి కాల్ చేయాలని,చైన్ స్నాచ్ దొంగల బారిన పడకుండా తీసుకోవాలన జాగ్రత్తలు,వేసవి సెలవుల్లో బయటి ప్రాంతాలకు వెళ్లేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి కూడా వివరించటం జరిగింది.అదనంగా పెట్రోలింగ్ బాధ్యతలు,100 డయల్ కాల్,ఆఫెండర్ ల కదలికలు తనికి చేయటం వంటి బాద్యతలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అవినాష్ కుమార్,ఏస్పీ బైంసా రాజేస్ మీన ఏఎస్పీ,నిర్మల్ అన్ని పోలీస్ స్టేషన్ల ఎస్ఐలు,మహళ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ క్రైమ్ నేరాలపై అవగాహన : ఎస్సై అశోక్



**ప్రజాపక్షం/లోకేశ్వరం :** లోకేశ్వరం మండలంలోని కిష్టాపూర్ గ్రామంలో నారీ శక్తి ప్రోగ్రాంలో భాగంగా సైబర్ కైమ్ నేరాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఎవరైనా గుర్తు తెలియని వ్యక్తులు మీకు అకౌంట్లో డబ్బులు వస్తాయని మీ అకౌంట్ నెంబర్లు ఓటీపీలు అడిగితే చెప్పకూడదని అలాంటి సమాచారాలు ఉంటే పోలీసులకు తెలియజేయాలని అలాగే ట్రాఫిక్ నియమ నిబంధనలు సరైన ధ్రువపత్రాలు హెల్మెట్ త్రిబుల్ రైడింగ్ చేయకూడదని తెలియజేశారు.అలాగే గంజాయి లాంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఎవరైనా విక్రయిస్తే సమాచారం అందించాలని తెలియజేశారు.అలాగే ఎవరైనా కొత్త వ్యక్తులు అనుమానీతులు గుర్తు తెలియని వ్యక్తులు కనిపిస్తే 100 కు ఫోన్ చేసి పోలీసులకు సమాచారం అందించాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ గంగాధర్ మహిళా కానిస్టేబుల్ వినీత పాల్గొన్నారు.

## పదవ తరగతి ఫలితాల్లో వాసవి విద్యాసంస్థల ప్రభంజనం..



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** నిర్మల్ జిల్లా కేంద్రంలో ఇటీవల విడుదలైన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో వాసవి విద్యాసంస్థలు ప్రభంజనం సృష్టించాయి.589 మార్కులతో నైనా రెడ్డి,ప్రథమ స్థానంలో నిలిచింది.ద్వితీయ స్థానంలో ఎ.నవ్య శ్రీ 588,తృతీయ స్థానంలో ఇ.మహేష్ కుమార్ 588,నాల్గొ స్థానంలో జి.ఆదిత్య 582,ఐదవ స్థానంలో జె.రిషి ఆరాధ్య,581,ఆరవ స్థానంలో విరాట్ రెడ్డి 580,నిలిచినటువంటి వాసవి విద్యార్థిని విద్యార్థులకు 570 పైనా 23 మంది విద్యార్థులకు 560 పైనా31 మంది విదాయర్థులకు 550 పైనా 44 మంది విద్యార్థులకు,550 పైన 104 విద్యార్థులు మార్కులు సాధించారు.అత్యుత్తమ విజయాలు సాధించిన వాసవి విద్యార్థిని విద్యార్థులకు వాసవి విద్యాసంస్థలు అభినందలు తెలిపారు.ఈ కార్యక్రమలంలో విద్యార్థుల తల్లిదండ్రులు బాణాసంచాలు పేల్చి హర్షం వ్యక్తం చేశారు.సంబరాలు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో వాసవి స్కూల్ కరస్పాండెంట్ పూత రెడ్డి పాఠశాల సెక్రటరీ జగదీష్ రెడ్డి,పిన్సిపల్ శ్రీనివాస్ శెట్టి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో మెరిసిన శాంతినికేతన్ స్కూల్ విద్యార్థులు..

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** నిర్మల్ జిల్లా కేంద్రంలోని పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో బ్రహ్మపురి శాంతినికేతన్ హై స్కూల్ విద్యార్థులు 100 శాతం మార్కులు సాధించారు.వీరిలో ఎ.హర్షిని 570,మార్కులతో పాఠశాల టాపర్గా నిలిచింది.కె.ఆశ్రిత్ 564,ఎ.అక్షర 559,పి.సహస్ర 557,వి.సాయి తేజ 556,సాయి రుత్విక్ 555,సి.త్రిలోచన 554,యం.హర్షవర్ధన్ 553,పి.కిరణ్మయి 551,మార్కులు సాధించారు.101 విద్యార్థులు గాను 52 మంది విద్యార్థులు 500 పైన మార్కులు సాధించి వారి ప్రతిభను కనబరచారు.వీరిని పాఠశాల కరస్పాండెంట్ ఎస్.భగవతి పద్మనాభ గౌడ్ ప్రదానోపాధ్యాయులు డి.శ్రీకాంత్ అకాడమిక్ ఇంచార్జ్ సి.శివానంద్ పిల్లలను అభినందించారు.మంచి మార్కులు రావడంతో పాఠశాల ఉపాధ్యయలను విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.




## తిర్యాణి మండలంలో పది ఫలితాల్లో 94 శాతం ఉత్తీర్ణత

**ప్రజాపక్షం/తిర్యాణి:** తిర్యాణి మండలంలో బుధవారం వెలువడిన పదవ తరగతి ఫలితాల్లో 94 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. మండలంలో 7 ప్రభుత్వ పాఠశాలలకు చెందిన 234 మంది విద్యార్థులు పరీక్షలు వ్రాయగా 219 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. గురుకులం పాఠశాలకు చెందిన కె శరణ్య అనే విద్యార్థిని 548 మార్కులతో మండల టాపర్ గా నిలిచినట్లు తిర్యాణి మండల విద్యాధికారి కె అంజయ్య తెలిపారు.

## పది ఫలితాలలో.... 32వ స్థానంలో కొమరం భీమ్ జిల్లా

### 90.42 శాతంతో బాలికలదే పై చేయి

**ప్రజాపక్షం / ఆసిఫాబాద్ :** రాష్ట్ర ప్రభుత్వము విడుదల చేసిన పదో తరగతి పరీక్షల ఫలితాల్లో కొముురం భీం ఆసిఫాబాద్ జిల్లా విద్యార్థులు సత్తా చాటారు. మార్చి లో నిర్వహించిన పదోతరగతి వార్షిక పరీక్షల్లో జిల్లా వ్యాప్తంగా మొత్తం 6,480 మంది పరీక్షలకు హాజరుకాగా 5,654 మంది ఉత్తీర్ణులయ్యారు. ఇందులో 3,035 మంది బాలురు హాజరు కాగా 2,539 మంది ఉత్తీర్ణులు అయ్యారు. 3,445 మంది బాలికలు పరీక్షలు రాయగా 3,115 మంది ఉత్తీర్ణులయ్యారు. రాష్ట్రవ్యాప్తంగా విడుదల చేసిన పదవ తరగతి ఫలితాల్లో కొముురం భీం ఆసిఫాబాద్ జిల్లా 87.25 శాతంతో 32వ స్థానంలో నిలిచింది.

## పదో ఫలితాలలో వంద శాతం ఉత్తీర్ణత సాధించిన శ్రీ విజయసాయి విద్యార్థులు

**ప్రజాపక్షం/బోధన్:** పదో తరగతి పరీక్ష ఫలితాలలో శ్రీ విజయ సాయి ఉన్నత పాఠశాల మరోసారి తన ప్రతిభను చాటి విజయ డంకాను మ్రోగించింది. 600మార్కులకు గాను పి.శ్రీనిధి, డి.ప్రతిక్ భగత్ లు 584మార్కులు సాధించారు. ఎం.వైష్ణవి, మిశ్రా, ఛాతిమా, కె.కౌశిక్ కళ్యాణ్ కు 583మార్కులు సాధించారని శ్రీ విజయ సాయి పాఠశాల కరస్పాండెంట్ కృష్ణమోహన్ తెలిపారు. ఈ సందర్భంగా వారి పాఠశాల పదవ తరగతి ఫలితాలలో వంద శాతం ఉత్తీర్ణత సాధించిందని పేర్కొన్నారు. ఇంతటి ఘన విజయం సాగించడానికి కారకులైన పాఠశాల ఉపాధ్యాయులకు విద్యార్థుల తల్లిదండ్రులకు అభినందనలు తెలిపారు. విజయం సాధించిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.

## పదో తరగతి ఫలితాల్లో కౌటాల విద్యార్థుల సత్తా

**ప్రజాపక్షం/కౌటాల :** పదో తరగతి ఫలితాల్లో కౌటాల మండల విద్యార్థులు తమ ప్రతిభను చాటుకున్నారు. మండలంలోని వివిధ పాఠశాలల్లోని విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. బోదంపెల్లి పాఠశాల 100శాతం ఉత్తీర్ణత సాధించగా, కౌటాల జడ్పి ఉన్నత పాఠశాల 73.6శాతం, గుండాయిపేట జడ్పి ఉన్నత పాఠశాల 61శాతం, ముత్తంపేట జడ్పి ఉన్నత పాఠశాల 84.4శాతం, కెజిబివి 89శాతం, మయూరి ఇంగ్లీష్ మీడియం పాఠశాల 100శాతం, ఇన్ఫాంట్ జీసస్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల 92.5శాతం ఉత్తీర్ణత నమోదు చేశాయి. మండల టాపర్‌గా మయూరి విద్యాలయానికి చెందిన దుర్గం వర్షశ్రీ 578 మార్కులు సాధించగా, అదే పాఠశాల విద్యార్థి శివ నాగ సాయి 569 మార్కులతో రెండో స్థానంలో నిలిచాడు. ఎం. హర్షిత్ 566 మార్కులతో మూడో స్థానం దక్కించుకున్నాడు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను మండల విద్యాశాఖాధికారి గావుడే హనుమంతు, మయూరి విద్యాలయ కరస్పాండెంట్, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

## తహసీల్దార్ ముందు గుడుంబా నిర్వాహకుల బైండోవర్

**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని పారుపల్లి, లక్కారం, మచ్చుపేట, ఖమ్మంపల్లి, అడవి శ్రీరాంపూర్ గ్రామాల్లో నాటు సారాయి విక్రేతలను తహశీల్దార్ మధుసూదన్ రెడ్డి ముందు బుధవారం మంథని ఎక్సైజ్ పోలీసులు బైండోవర్ చేశారు. సంవత్సర కాలానికి గాను లక్ష రూపాయల పూచికత్తుపై వీరిని బైండోవర్ చేసినట్లు ఎక్సైజ్ పోలీసులు తెలిపారు.

## అవయవ దానం అత్యున్నత మైన దానం

**ప్రజాపక్షం / రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** అవయవ దానం అత్యున్నత మైన దానమని, మానవత్వంతో అమరత్వం పొందవచ్చు నని, మరణానంతర జీవం మరణించి జీవిం చవచ్చని తెలంగాణ నేత్ర శరీర అవయవ దాతల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ పరికిపండ్ల అశోక్ పేర్కొన్నారు. గత మూడు దశాబ్దా లుగా అనేక సామాజిక కార్యక్రమాలు నిర్వ హిస్తున్న సిరిసిల్ల వాసి గోనె ఎల్లప్పను తెలం గాణ నేత్ర శరీర అవయవ దాతల(టిఈఓబి డిఏ) సంఘం జిల్లా కన్వీనర్ గా డాక్టర్ అశోక్ నియమించారు. హైదరాబాదులో జరిగిన రాష్ట్ర కార్యనిర్వాహక సమావేశంలో గోనె ఎల్లప్పకు సిరిసిల్ల జిల్లా కన్వీనర్ గా నియామక పత్రాన్ని అందజేశారు. వారు సిరిసిల్ల జిల్లాలో అవయవదానంపై అవగా హన, నేత్రదానాలు, దేహదానాలు ప్రోత్స హించవలసి ఉంటుందని, ఈ పదవి కాలం మూడు సంవత్సరాలు ఉంటుందని, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా పనిచే యవలసి ఉంటుందని అశోక్ తెలిపారు.

## వైభవంగా పెద్దమ్మ పెద్దిరాజుల కళ్యాణ మహోత్సవం

**ప్రజాపక్షం / ముస్తాబాద్ :** ముస్తాబాద్ మండలం కొండాపూర్ గ్రామం పెద్దమ్మ ఆలయంలో కల్యాణ మహోత్సవాన్ని నిర్వా హకులు వైభవంగా నిర్వహించారు. బుధ వారం పెద్దమ్మ ఆలయంలోని పెద్దమ్మ, పెద్ది రాజులకు పట్టాలు వేసి, కల్యాణాన్ని ఘనంగా జరిపించారు.గ్రామ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నిర్వాహకులు అమ్మ వారికి పట్టువస్త్రాలు సమర్పించారు. డప్పుచ ప్పుళ్లతో పెద్దమ్మ బోనాలను ముదిరాజ్‌లు ఊరేగింపుగా దేవాలయానికి తీసుకొచ్చి అమ్మవారికి సమర్పించారు. అమ్మవారి సన్నిధిలో ఒగ్గు కళాకారులతో ఒగ్గు కథలు చెప్పించారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో చేరుకుని పెద్దమ్మ, పెద్దిరాజులను దర్శించుకున్నారు. అనం తరం అన్నదానం కార్యక్రమం నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు రాజం, ఉపాధ్యక్షుడు రాజు, కోశాధికారి కాశయ్య, రైటర్ వెంకటి, సలహాదారుడు నందం ముదిరాజ్ సంఘ సభ్యులు తదిత రులు పాల్గొన్నారు.

## కంప్యూటర్ ఆపరేటర్ నియామకం



**ప్రజాపక్షం / ముస్తాబాద్ :** ముస్తాబాద్ మండలం లో చిప్పలపల్లి గ్రామానికి చెందిన జెల్ల లింగయ్య ముస్తాబాద్ విద్యుత్ శాఖలో లైన్ మెన్ గా విధులు నిర్వహిస్తూ గత కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు. అతని కుమారుడు జెల్ల భాను ప్రసాద్ కి మండల సెస్ డైరెక్టర్ అంజిరెడ్డి చొరవతో బుధవారం సెస్ ఆఫీసు లో జూని యర్ అసిస్టెంట్ కంప్యూటర్ ఆపరేటర్ గా నియమిస్తూ నియామక పత్రాన్ని అందజే శారు. ఈ కార్యక్రమంలో సెస్ ఏఈ విష్ణు తేజ, గాడిచర్ల దేవయ్య, తాడేపు ఎల్లం,కొమ్మటి రాజమల్లు, మాచేటి లక్ష్మన్ తదితరులు పాల్గొన్నారు.

# ర్యాంకుల పేరిట మోసం చేస్తున్న విద్యాసంస్థలు



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:** ఇటీవల జేఈఈ మెయిన్స్ పరీక్షల ఫలితాలు విడుద లైన సందర్భంగా కొన్ని విద్యాసంస్థలు రిజ ర్వ్‌డ్ కేటగిరీ ర్యాంకులను జనరల్ కేటగిరీ ర్యాంకులుగా ప్రచారం చేసుకుంటూ విద్యార్థు లను, వారి తల్లిదండ్రులను మోసం చేస్తున్నా యని బిసి సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ ఆరోపించారు. ఒక ప్రముఖ విద్యాసంస్థ 49 వ ర్యాంకు రిజర్వ్ కేటగిరీకి చెందిన (వికలాంగుల కోటా) ర్యాంకు వస్తే దానిని రిజర్వ్ కేటగిరీ కింద చూపెట్టకుండా జనరల్ కేటగిరీగా చూపిస్తూ విద్యార్థులను తల్లిదండ్రులను మోసం చేస్తూ అడ్మిషన్లను తీసుకుంటున్నారని పేర్కొన్నారు. మరో ప్రముఖ విద్యాసం స్థలో వికలాంగుల కోటాలో 17వ రిజర్వ్ ర్యాంకును జన రల్ ర్యాంకుగా చూపించారని ఆరోపించారు. ఇలా నగరం లోని దాదాపు అన్ని విద్యాసంస్థలకు సంబం ధించిన ర్యాంకులపై, వాటి ప్రకటనలపై పూర్తిస్థాయి విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, వారి కళాశాలలో ఎంత మంది విద్యార్థులు వార్షిక పరీక్ష హాజ రయ్యారు? ఎంత మంది ఉత్తీర్ణత పొందారు? ఎంతమంది ఫెయిల్ అయ్యారు? అనే వివరాలు కళాశాల యాజ మాన్యం, ఇంటర్మీడియట్ బోర్డు అధికారులు బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. వేల సంఖ్యలలో విద్యార్థులు పరీక్షకు హాజరైతే వందల సంఖ్యలో విద్యార్థులు పాస్ అవు తున్నారని, వీటిని దాచి విద్యార్థులను తల్లిదండ్రులను కళా శాల యాజమాన్యాలు మోసం చేస్తున్నాయన్నారు. తల్లిదం డ్రులు గమనించి కళాశాల ఉత్తీర్ణత ర్యాంకులను పరిశీలిం చిన పిమ్మటనే అడ్మిషన్ పొందాలని కోరారు.

## క్రీడాకారిణిలకు ఫేస్‌బుక్ మిత్రుల చేయూత

**ప్రజాపక్షం / ధర్మపురి :** పవర్ లిఫ్టింగ్ విభాగంలో అద్భు తంగా రాణిస్తూ, అంతర్జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనే అర్హత సాధించినప్పటికీ, పోటీల్లో పాల్గొనడానికి ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న ఇరువురు పేద విద్యార్థినిలకు ఫేస్ బుక్ మిత్రులు రూ.1.16 లక్షలు సాయం అందించారు. వివరాలు ఇలా ఉన్నాయి. జగిత్యాల జిల్లా ధర్మపురి పట్ట ణానికి చెందిన శ్యామ్ రావ్ ఐశ్వర్య, నక్కలపేట్ గ్రామానికి చెందిన భుక్య శ్రావణి లు పవర్ లిఫ్టింగ్ విభాగంలో రాణిస్తూ మే 5 న ఉత్తరాఖండ్ లో నిర్వహించే ఏషియన్ ఇంటర్నేషనల్ పోటీల్లో పాల్గొనడానికి అర్హత సాధించారు. పోటీల్లో పాల్గొనడానికి ఆర్థికంగా ఇబ్బంది పడుతుండగా ధర్మపురికి చెందిన సామాజిక సేవకుడు రేణికుంట రమేష్ స్పందించి ఏప్రిల్ 4న ఫేస్ బుక్ లో పోస్ట్ చేశాడు. ఎన్నా రైలు స్పందించి శ్రావణి తండ్రి బ్యాంక్ ఖాతాకు రూ. 1.16 లక్షలు విరాళాలు అందించారు. స్థానిక సీఐ రాం నర్సింహా రెడ్డి చేతుల మీదుగా స్థానిక పోలీస్ స్టేషన్ లో ఎస్సై ఉదయ్ కుమార్ తో కలిసి శ్రావణికి రూ. 66 వేలు ఐశ్వ ర్యకు రూ. 50 వేలను పంపిణీ చేయించాడు. ఈ సంద ర్భంగా రమేష్ తో పాటు సాయం అందించిన దాతలను సీఐ అభినందించారు.




## ఎల్ఐసి యూనియన్ ఆధ్వర్యంలో ఉచిత మజ్జిగ పంపిణీ



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:** ఇన్సూరెన్స్ కార్మిక సంఘం నాయకుడు కె.వేణుగోపాల్ రావు నాలుగో వర్ధంతి సందర్భంగా ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వ ర్యంలో స్థానిక ఎల్ఐసి డివిజనల్ కార్యాలయం ముందు ఉచిత మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ మార్కెటింగ్ మేనే జర్ కె.సోమశేఖర్‌రావు మాట్లాడారు. వేణుగో పాల్ కేవలం ఉద్యమాల నాయకుడు మాత్రమే కాదని అసలైన మానవతా వాది అని కొనియా డారు. అత్యంత దురదృష్టకరమైన రీతిలో ఆయన అకాల మరణం కార్మిక ఉద్యోగ ఉద్యమాలకు తీరని లోటు అని, ఆయన ఆశయాలను ముందుకు తీసుకె ళ్లడమే సమర్పించే నివాళి అని పేర్కొన్నారు. యూనియన్ ప్రధాన కార్యదర్శి వామన్ రావు మాట్లాడుతూ జాతీయస్థా యిలో ఉపాధ్యక్షుడు అయినప్పటికీ అందరితో ఆప్యా యంగా ఆత్మీయంగా ఉండే గొప్ప వ్యక్తిత్వం ఆయనదని, ఆయన అన్ని రంగాలపై అవగాహన కలిగి ఉండే వారని, అంత గొప్ప దార్శనికుడిని కోల్పోవడం బాధాకరమని అన్నారు. కార్యక్రమంలో క్లాస్ వన్ అధికారులు నారా యణ, రఘు, యూనియన్ డివిజనల్ నాయకులు సూర్య కళ, బసవేశ్వర్, అనుపమ, శ్రీలత, డివో యూనిట్ నాయ కులు మహేష్, మల్లేశం, బ్రాంచ్ వన్ నాయకులు డి.శ్రీని వాస్, బత్తిని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. దాదాపు 300 మంది బాటసారులకు మజ్జిగను అందజేశారు.

## ప్రజావాణి దరఖాస్తుపై చర్యలు ఏవి..?

**ప్రజాపక్షం/ఇల్లంతకుంట :** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంత కుంట మండలం తాళ్లపల్లి గ్రామ రెవెన్యూ శివారులో నక్ష బాటలో అక్రమంగా నిర్మించిన రాజరాజేశ్వర అగ్రో ఇండ స్ట్రీస్ పై ఫిబ్రవరిలో జిల్లా కలెక్టర్ కు ప్రజావాణిలో ఫిర్యాదు అందించి. ఇట్టి ఫిర్యాదును జిల్లా కలెక్టర్ ఇల్లంతకుంట తహశీల్దార్ కార్యాలయానికి బదిలీ చేసి వారం రోజుల్లో సమస్యను పరిష్కరించి నివేదిక అందించాలని తెలిపాడు. అయినప్పటికీ కూడా మండల సర్వేయర్ తనకు ఏమీ పట్ట నట్లు, ఎన్ని సార్లు కలిసి మొరపెట్టున్న నేనేమీ చేయాలి అంటూ నిర్లక్ష్యంగా సమాధానం ఇస్తున్నాడని బాధితుడు తెలిపాడు. దీనిపై స్థానిక తహశీల్దార్ వివరణ కోరగా మండల సర్వేయర్ కి లెటర్ పెట్టానని పని అవుతుందని తెలుపుతున్నారు. ఈ ఇండస్ట్రీ నిర్మాణానికి ఎన్ని సార్లు అభ్యంతరం తెలుపుతూ అధికారులకు విన్నవించినా పట్టిం చుకున్న పాపాన పోలేదని బాధితులు వాపోతున్నారు. 2022 సంవత్సరంలో ఇదే తాళ్లపల్లి గ్రామంలో రైతులు వారించినా కూడా నక్ష బాట ఎలా ఉంటే అలాగే నక్ష తీస్తా మని అధికారులు దగ్గర ఉండి మరి నక్ష రోడ్డు నిర్మాణం చేపట్టారు. పర్మిషన్ ఇచ్చామని మేమేం చేయాలంటూ నిర్ల క్ష్యపు సమాధానం తెలుపుతున్నారు. గతంలో ఫిర్యాదు చేసిన బాధితుడిని చంపుతామని మిల్లు యాజమాన్యం బెది రింపులకు గురి చేసినట్టు సమాచారం. ఏది ఏమైనా సామా న్యుడికి ఒక రూల్, బలిసినోడికి ఒక రూల్ అన్నట్టు ఇల్లం తకుంట మండలంలో నడుస్తుంది. ఇట్టి అక్రమ మిల్లుల నిర్మాణం వల్ల దుమ్ము ధూళి అధికంగా పక్కన పంట పొలా లపై పడటంతో దిగుమతి కూడా తగ్గుతుంది. ఉదయం నుండి సాయంత్రం వరకు వ్యవసాయ పనులు చేసే రైతు లకు, రైతు కూలీలకు శ్వాసకోశ ఇబ్బందులు ఎదురవుతు న్నాయి. ఉడకపెట్టిన నీళ్లను వృథాగా వదిలేయడంతో ఆ దుర్వాసనకు చుట్టు పక్కల రైతులకు అక్కడ కనీసం నిలవ డలేని పరిస్థితి నెలకొంది.


Name Anil
Mobile No.
Address :Thallapalli,Ellanthakuta,Ellanthakuta
Village :THALLAPALLE
Mandal :ILLANTHAKUNTA
Grievance Subject :Requests

Your Grievance is Registered vide Registration no.RJ066/E/2025/00015 On10-02-2025Please keep the registration number for all future correspondence. Your Grievance is sent to

## ఘనంగా బసవ జయంతి వేడుకలు

**ప్రజాపక్షం / రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** బసవ జయంతి వేడుక లను ఘనంగా నిర్వహించారు. బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో బుధవారం బసవ జయంతి వేడుకలను నిర్వహించగా, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా హాజరయ్యారు. ముందుగా బసవేశ్వర చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో సిరిసిల్ల ఆర్డీవో రాధాబాయి, జడ్పీ సీఈవో వినోద్ కుమార్, బీసీ సంక్షేమ శాఖ అధికారి రాజ మనోహర్ రావు, డీఆర్డీఓ శేషాద్రి, కుల సంఘం ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## డిసిసి అధ్యక్ష పదవి మేడిపల్లి సత్యంకు కేటాయించాలి

**ప్రజాపక్షం/రామడుగు:** కరీంనగర్ జిల్లా డిసిసి అధ్యక్ష పదవిని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు కేటాయించాలని యువ జన కాంగ్రెస్ రామడుగు మండల అధ్యక్షుడు అనుపురం పర శురాం గౌడ్ కోరారు. ఈ సందర్భంగా పరశురాం గౌడ్ మాట్లా డుతూ పేద ప్రజల సమస్యల పట్ల ప్రశ్నించేతత్వం కార్యకర్తలకు ప్రజలకు అందుబాటులో ఉన్న వ్యక్తికి డిసిసి అధ్యక్ష పదవిని కేటా యిస్తే జిల్లాలో మరింత పార్టీ బలోపేతం చేసేందుకు అవకాశం ఉందన్నారు.

## మహాత్మా శ్రీబసవేశ్వర 892 జయంతి

**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:** మహాత్మా శ్రీ బసవేశ్వర 892 జయంతి ఉత్సవాలను జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో కలెక్టర్ టలో ఘనంగా నిర్వహించారు. శ్రీ బసవేశ్వర చిత్రపటానికి కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, డిఆర్‌వో వెంక టేశ్వర్లు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ మూఢనమ్మకాలు బలంగా ఉన్న పూర్వపు రోజుల్లో తన బోధనల ద్వారా ప్రజలను మూఢాచారాల నుంచి కాపాడారని అన్నారు. సమాజంలో కుల, వర్ణ లింగ వివక్షతకు వ్యతిరేకంగా పోరాడారని గుర్తు చేశారు. సమానత్వాన్ని బోధించిన అభ్యుదయవాది మహాత్మ శ్రీ బసవేశ్వర జయంతిని ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించడం హర్షణీయ మని అన్నారు. ఈ కార్యక్రమంలో లింగాయతుల సంఘం నాయ కులు, వీరశైవ మహాసభ నేతలు, అధికారులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్ళు వేగవంతం చేయాలి

**ప్రజాపక్షం / చందుర్తి :** లారీలు , గన్నీ సంచులు కొరత లేకుండా చూసి ధాన్యం కొనుగోళ్ళు వేగవంతం చేయాలని చందుర్తి మండల రైతు సంక్షేమ సంఘం మాజీ మండల అధ్యక్షులు చిలుక పెంటయ్య అధికారులను కోరారు.ధాన్యం కొనుగోలు లో జరుగు తున్న అవినీతి పై బుధవారం స్థానిక తహసిల్దార్ తో చర్చించామ న్నారు.కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లులకు తరలించే క్రమం లో లారీ డ్రైవర్లు రైతుల వద్ద నుండి ఒక్కో సంచికి ఒక రూపాయి నుండి రెండు రూపాయల వరకు వసూలు చేస్తున్నారని ఆవేదన చెందారు. లారీ డ్రైవర్లు ఈ పద్ధతి మానుకోకోక పోతే రైతులతో కలిసి మండల కేంద్రం లో పెద్ద నిరసన తెలుపుతామని, సోమవారం ప్రజావాణిలో కలెక్టర్ ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్య క్రమం లో రైతులు పాల్గొన్నారు.

## ఎస్ఎస్‌వికెలో ఆత్మీయ సమ్మేళనం

**ప్రజాపక్షం/ఇల్లంతకుంట :** ఇల్లంతకుంట మండలం గాలిపల్లి గ్రామంలో గల శ్రీ సాయి విద్యానికేతన్ హై స్కూల్ లో 2009 2010 సంవత్సర విద్యార్థులు పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మే ళనం ఘనంగా నిర్వహించుకున్నారు. 15 సంవత్సరాల తర్వాత కలిసిన విద్యార్థులు ఉపాధ్యాయులతో కలిసి చదువుకున్న రోజుల్లో జరిగిన అనుభవాలు, ప్రస్తుతం వారు ఎవరెవరు ఏం చేస్తున్నారో తెలుసుకొని, ఇలా అందరూ ఒకే వేదికపై కలవడం సంతోషంగా ఉందని తెలిపారు. విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులకు శాలు వాతో సత్కరించి మెమొంటో లు అందించారు. ఒకే బ్యాచ్ కి చెందిన ముగ్గురు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడం అభినందనీయ విషయమని, అనంతరం వారిని శాలువాతో సత్కరించిన కరస్పాం డెంట్ సుధగోని రమేష్. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాం డెంట్ సుదగోని రమేష్, ప్రధానోపాధ్యాయురాలు సుధగోని కళ్యాణి, ఉపాధ్యాయులు డా. తునికి తిరుపతి, సంజీవ్, వెగ్గలం లక్ష్మీ పతి, ప్రవీణ్ గౌడ్, విద్యార్థులు పాల్గొన్నారు.

# పౌర హక్కులపై అవగాహన అవసరం

**ప్రజాపక్షం/గొల్లపల్లి :** పౌర హక్కుల పై ప్రతి ఒకరు అవగాహన కలిగి ఉండాలని గొల్లపల్లి ఎస్సై చిర్ర సతీష్ పేర్కొన్నారు .జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని బొంకూర్ గ్రామంలో పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎస్సై మాట్లాడుతూ భారత రాజ్యాంగం కల్పించిన హక్కులకు ఎలాంటి కలిగిన చట్టపరమైన చర్యలుంటాయన్నారు.భంగం కలిగించిన వారు ఎవరైనా సరే శిక్షార్హులవుతారన్నారు.కుల వివక్ష ,అంటరానితనం ,వృద్ధులు ,మైనార్టీ ,దళిత ,వెనుకబడిన సమాన ఉపాధి హామీ తదితర హక్కుల గురించి వివరించారు.కుల మతాలకు అతీతంగా అందరూ కలిసి ఉండాలని సూచించారు.రాజకీయంగా,సామాజికంగా ,ఆర్థికంగా వెనుకబడిన వారికి రాజ్యాంగం హక్కులు కల్పించిందన్నారు.వీటిని అన్ని వర్గాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.అనంతరం ఆర్ ఐ జీవన్ మాట్లాడుతూ గ్రామ ప్రజలందరూ ఐక్యతతో శాంతి యుతంగా సమానత్వంతో కలిసి మెలిసి ఉండాలని ,విద్యతోనే విలువలు పెరుగుతాయి కాబట్టి పిల్లలకు మెరుగైన విద్య అందేలా తల్లిదండ్రులు బాధ్యతలు చేపట్టాలన్నారు.పిల్లల చదువులు మధ్యలోనే ఆపేయకుండా వారిని ప్రోత్సాహించి చదివిస్తే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం కల్పిస్తున్న పౌర హక్కుల పై పూర్తి అవగాహన కలుగుతుందని గ్రామస్తులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఎస్సై చిర్ర సతీష్ ,ఆర్ ఐ జీవన్ ,పంచాయతీ కార్యదర్శి కనక లక్ష్మి ,మాజీ ఉప సర్పంచ్ శ్రీధర్ ,విద్యుత్ లైన్మెన్ నరేష్,ఇంటలిజెంట్ శ్రీధర్ ,సూరమల సతీష్,ముల్కల శ్రీనివాస్,ప్రవీణ్ రావు ,కనపర్తి శ్రీనివాసరావు ,శ్రీకాంత్ ,దయాకర్,నారాయణ,కొండయ్య ,శ్రీకాంత్,సాంబార్ రాజు,ప్రశాంత్,మాదాస్ గంగారాం ,మహమ్మద్ రజాక్,దేవానంది రాజు,మనోహర్ ,సంతోష్,కమలాకర్,గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.



## పదిలో వందశాతం ఉత్తీర్ణత

**ప్రజాపక్షం/జగిత్యాలటౌన్:** ప్రభుత్వం ప్రకటించిన పదవ తరగతి ఫలితాలలో జగిత్యాల జిల్లా బుగ్గారం మండలంలోని అన్ని పాఠశాలలకు చెందిన 126 మంది విద్యార్థులు 100శాతం ఫలితాలు సాధించినట్లు మండల విద్యాధికారి వెంకటేశ్వర్లు తెలిపారు. యశ్వంత్‌రావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన జె.చరని 540 మార్కులతో మండల టాపరుగా నిలిచింది. బుగ్గారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన కె. ఐశ్వర్య 539 మార్కులతో, వెలుగొండ ఉన్నత పాఠశాలకు చెందిన డి.సౌజన్య 539 మార్కులతో రెండవ టాపర్లుగా నిలిచారు. షకల్ల ఉన్నత పాఠశాలలో శ్రీశాంత్ 524 మార్కులు, గోపులాపూర్ ఉన్నత పాఠశాలలో అమూల్య 510 మార్కులు, గ్లోబల్ హైస్కూల్లో మణీంద్ర 511 మార్కులు, మద్దునూర్ ఉన్నత పాఠశాలలో తిరుమల 504 మార్కులు, సిరికొండ ఉన్నత పాఠశాలలో అభిరామ్ 473 మార్కులతో ఆయా పాఠశాలల్లో టాపర్లుగా నిలిచారు. వెలుగొండ ఉన్నత పాఠశాలలో 18 మంది విద్యార్థులకు గాను 9 మంది విద్యార్థులు 500 పైగా మార్కులు సాధించారు. 100శాతం ఫలితాలు సాధించిన పాఠశాలల ప్రదానోపాధ్యాయులను ఉపాధ్యాయ బృందాన్ని విద్యార్థులను మండల విద్యాధికారి వెంకటేశ్వర్లు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మోహన్‌రెడ్డి అభినందించారు.

## పది ఫలితాల్లో వంద శాతం ఉత్తీర్ణత

**ప్రజాపక్షం/కరీంనగర్:** కరీంనగర్‌లోని సెయింట్‌పాల్స్ హైస్కూల్‌లో 10వ తరగతి ఫలితాల్లో వంద శాతం ఉత్తీర్ణతతో విజయాన్ని నమోదు చేసింది. ఈ ఘనత సాధించినందుకు విధ్యార్థులు, వారి తల్లి దండ్రులు, ఉపాధ్యాయులను పాఠశాల యాజమాన్యం అభినందించింది. ఈ సంధర్భంగా స్కూల్ చైర్మన్ రాజ్ కుమార్ మాట్లాడుతూ విధ్యార్థులు చూపించిన అంకితభావం, గురువుల మార్గదర్శనం, తల్లిదండ్రుల సహకారంతో ఈ గొప్ప ఫలితాన్ని సాధించగలిగామని పేర్కొన్నారు. ప్రిన్సిపాల్ లీనా ప్రియదర్శిని మాట్లాడుతూ విధ్యార్థుల కృషికి ఇది నిదర్శనమని, భవిష్యత్తులోనూ ఇలాంటి విజయాలను అందుకోవాలని ఆకాంక్షించారు.

## ఆర్టీసీ బస్సులో పొగలు అప్రవత్తమైన డ్రైవర్

**ప్రజాపక్షం / మల్లాపూర్:** జగిత్యాల నుండి మల్లాపూర్ మీదుగా నిర్మల్ వెళ్లే ఆర్టీసీ బస్సులో ఒక్కసారిగా ఇంజన్లో పొగలు రావడంతో గ్రహించిన డ్రైవర్ అప్రమత్తం కావడంతో ప్రమాదం తప్పింది. ప్రయాణికులు స్థానికులు తెలిపిన ప్రకారం సుమారు 100 మందికి పైగా ప్రయాణికులతో జగిత్యాల నుండి బయలుదేరిన ఆర్టీసీ బస్సు మల్లాపూర్ గొర్రెపల్లి గ్రామాల మధ్యన అడవి ప్రాంతంలో ఒక్కసారిగా పొగలు రావడం గ్రహించి డ్రైవర్ బస్సును పక్కకు నిలిపివేసి, వెనువెంటనే ప్రయాణికులను దించి వేశారని తెలిపారు. డ్రైవర్ గ్రహించకుంటే పెద్ద ప్రమాదమే జరిగి ఉండేదని, ముందుగా గ్రహించడంతోనే ప్రమాదం తప్పిందని ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు. అనంతరం వేరే బస్సులో ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా గమ్యస్థానాలకు చేరవేశారు. పరిమితికి మించి ప్రయాణికులు ఎక్కడం, ఎండ తీవ్రత అధికంగా ఉండడంతోనే ఓవర్ హీట్ అయి పొగలు వచ్చినట్లు సమాచారం.




## 100% ఉత్తీర్ణత సాధించిన మైనార్టీ గురుకుల విద్యార్థినిలు

**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** బుధవారం రోజున పదవ తరగతి 2025 ఫలితాల్లో రంగంపల్లిలోని మైనార్టీ బాలికల పాఠశాలకు చెందిన విశ్వ శ్రీ 586, వైష్ణవి 579, చంద్ర వైష్ణవి 569, మరియు 16 మంది విద్యార్థులు 10 జీపీఏ, 500 కు పైగా మార్కులు 30 మంది విద్యార్థులు సాధించినట్లు ప్రిన్సిపాల్ భాగ్యలక్ష్మి తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ భాగ్యలక్ష్మి మాట్లాడుతూ ఒక్కొక్క విద్యార్థినిపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తూ, పటిష్టమైన ప్రణాళికతో నిరంతరం అధ్యాపకులచే విద్యార్థినులకు పోటీ పరీక్షలు నిర్వహిస్తూ, పరీక్షలకు సన్నద్ధం చేసినట్లు తద్వారా బాలికల మైనార్టీ గురుకుల పాఠశాలలో 100% ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా నిరంతరం విద్యార్థినుల పురోగతిని పర్యవేక్షిస్తూ ఉత్తమ ఫలితాలు సాధించేలా కృషి చేసిన పాఠశాల అధ్యాపకులకు మరియు ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినిలకు శుభాకాంక్షలు తెలిపారు.

## పర్యాటకులపై ఉగ్ర దాడి అమానుష చర్య

**ప్రజాపక్షం/ముత్తారం:** కశ్మీర్ లోని పహల్గాంలో దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అమాయక పర్యాటకులను టెర్రరిస్టులు కాల్చి చంపిన ఘటన అత్యంత హేయమైన చర్య అని మార్నింగ్ వాకర్స్ అధ్యక్షుడు,మాజీ సర్పంచ్ ఇల్లందుల అశోక్ గౌడ్ అన్నారు.పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని ఓడేడు గ్రామంలో మార్నింగ్ వాకర్ ఆధ్వర్యంలో పహల్గాం దుర్ఘటనలో మృతులైన వారికి ఉదయం వాకింగ్ వేళలో రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు.ఈ సందర్భంగా అశోక్ గౌడ్ మాట్లాడుతూ పర్యాటకులపై ఉగ్రవాదులు విచక్షణ రహితంగా కాల్పులు జరిపి 28 మంది అమాయక ప్రజలను పొట్టన పెట్టుకున్నారన్నారు. అతి క్రూరమైన ఈ చర్యను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మార్నింగ్ వాకర్ టీం అధ్యక్షుడు ఇల్లందుల అశోక్ గౌడ్,ముస్కె సదానందం, సంపత్ గౌడ్,పొలం చిరంజీవి,ఐలాపురం విష్ణు,అక్కపాక ప్రభాకర్,దాసరి దామోదర్ గౌడ్, దాసరి జగన్ గౌడ్,అల్లాడి కిషన్ రావు,శ్రీకాంత్ తోపాటు తదితరులు ఉన్నారు.



## అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలకు మే నెలంతా వేసవి సెలవులు

**ప్రజాపక్షం/గోదావరిఖని:** రాష్ట్రంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో పనిచేస్తున్న టీచర్లు, ఆయాలకు మే నెలంతా వేసవి సెలవులను ప్రభుత్వం ప్రకటించిందని తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్(ఎఐటియుసి) రాష్ట్ర అధ్యక్షురాలు ఎం.సాయిశ్వరీ తెలిపారు. బుధవారం హైదరాబాద్‌లోని స్త్రీ, శిశు సంక్షేమశాఖ రాష్ట్ర కార్యాలయంలో కమిషనర్ ఎం.క్రాంతి వెస్లీతో అసోసియేషన్‌తోపాటు ఇతర సంఘాల నాయకులు జరిపిన చర్చల్లో వేసవి సెలవులపై సానుకూలత వ్యక్తం చేసినట్లు తెలిపారు. తీవ్రమైన ఎండల కారణంగా తల్లులు, పిల్లలు అంగన్‌వాడీ కేంద్రాలకు రావడంలేదని, కేంద్రాల నిర్వహణ కష్టతరంగా ఉందని చెప్పినట్లు తెలిపారు. లబ్ధిదారులకు ఇంటి వద్దే పోషకాహారాలను అందజేసేలా ఆదేశిస్తూ వేసవి సెలవులను ఇవ్వాలని కోరినట్లు తెలిపారు. వేసవి సెలవులను ప్రకటించినందుకుగాను రాష్ట్ర మంత్రి సీతక్క, కమిషనర్, ఉన్నతాధికారులకు అసోసియేషన్ తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు సాయిశ్వరీ తెలిపారు.

## పది ఫలితాల్లో సత్తాచాటిన 'సరస్వతి'

**ప్రజాపక్షం/రామడుగు:** ఎస్సెస్సీ ఫలితాల్లో రామడుగు మండలం వెలిచాల సరస్వతి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విధ్యార్థులు సత్తాచాటినట్లు కరెస్పాండెంట్ ఉప్పుల శ్రీనివాస్ తెలిపారు. కోయడ హర్షిత 555, ఎల్లమమ్మల ప్రసన్న 552, మొగుళ్ల అస్మిత 547, మొగుళ్ల వైష్ణవి 547, మల్లాపురం హర్షవర్ధన్ 546, కముటం తనుష్ 541 మార్కులు సాధించారన్నారు. 26 మంది విధ్యార్థుల్లో 19 మంది 500 మార్కులకు పైగా సాధించినట్లు ఆయన పేర్కొన్నారు. ఉత్తమ మార్కులు సాధించిన విధ్యార్థులను కరెస్పాండెంట్ ఉప్పుల శ్రీనివాస్, కో కరెస్పాండెంట్ ఉప్పుల సత్యం అభినందించారు.

## సామాజిక న్యాయానికి ప్రతీక బసవేశ్వరుడు

**ప్రజాపక్షం/జగిత్యాల ప్రతినిధి:** మహాత్మ బసవేశ్వరుడు సామాజిక న్యాయం కోసం పరితపించాడని మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి అన్నారు.జగిత్యాల పట్టణంలోని దరూర్ క్యాంపులో గల బసవ కూడలి వద్ద బసవేశ్వర స్వామి జయంతి సందర్భంగా బుధవారం మాజీ మంత్రి వర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి, కుల సంఘం నాయకులతో కలిసి విగ్రహానికి పూల మాలవేసి ఘనంగా నివాలార్పించారు.ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ బసవేశ్వరుడు సమానత్వం,, కుల వివక్ష లేకుండా సమ సమాజ నిర్మాణానికి ఆయన చేసిన బోధనలు యువతకు మార్గదర్శకంగా నిలువ్వాలన్నారు.బసవేశ్వరుడు ఇచ్చిన బోధనలు ప్రజలు ఆచరణలోకి తీసుకురావాలన్నారు.అలాగే జిల్లా కలెక్టరెట్ కార్యాలయంలో జిల్లా అదనపు కలెక్టర్ బీఎస్ లత ఆధ్వర్యంలో బసవేశ్వరుడి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులార్పించారు.బసవేశ్వరుడి బోధనలు మానవాళి ఆదర్శంగా తీసుకోవాలన్నారు.కార్యక్రమంలో కంది కైలాసం, చంద్ర శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన సిఎస్‌కు ఎమ్మెల్యే అభినందనలు

**ప్రజాపక్షం/జగిత్యాల ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి గా నియమితులైన రామకృష్ణారావును జగిత్యాల ఎమ్మెల్యే డా.ఎం.సంజయ్ కుమార్ అభినందించారు.హైదరాబాద్ లోనిసీ ఎస్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా రామకృష్ణారావును ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కలిసి పుష్ప గుచ్చాం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## అవగాహన సదస్సు

**ప్రజాపక్షం/జగిత్యాలటౌన్:** జగిత్యాల పట్టణంలోని జాయింట్ యాక్షన్ కమిటీ ముస్లిం పర్సనల్ లా బోర్డు వారి ఆధ్వర్యంలో వక్ఫ్ సవరణ బిల్లుతో జరిగే నష్టాలు, రాజ్యాంగ హక్కుల పరిరక్షణ మత స్వేచ్ఛ హక్కుల పరిరక్షణ కోరుతూ మహిళలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా విచ్చేసిన ముస్లిం పర్సనల్ లా బోర్డు మహిళ విభాగం హైదరాబాద్ సభ్యురాలు జలీసా సుల్తానా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఆమోదించిన వక్ఫ్ బిల్లును వెంటనే ఉపసహరించుకోవాలని అన్నారు.

## సమానత్వం కోసం బసవేశ్వరుడు

**ప్రజాపక్షం/జగిత్యాలటౌన్:** బసమేశ్వరుడు సమానత్వం సామాజిక న్యాయం కోసం బోధనలు చేశారని బసవేశ్వర జయంతి రాష్ట్ర ఉత్సవ కమిటీ సభ్యులు జగిత్యాల కు చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు గుంటీ జగదీశ్వర్ అన్నారు. బుధవారం బసవేశ్వర జయంతిని రాష్ట్ర ప్రభుత్వం హైదరబాద్ లోని రవీంద్రభారతీలో అధికారికంగా నిర్వహించగా ముఖ్య అతిథిగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హాజరయ్యారని తెలిపారు.

బసవేశ్వరుడి బోధనలు ప్రతి ఒక్కరు అనుసరించాలని జగదీశ్వర్ కోరారు. కార్యక్రమానికి హాజరైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం విక్రమార్క, మంత్రి ప్రభాకర్, వేదికపై ఉన్నా నేతలకు జగదీశ్వర్ సన్మానించారు. ఉపముఖ్యమంత్రి బల్లు భట్టి విక్రమార్క, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, ప్రభుత్వ సలహాదారు వేం నరేంధర్‌రెడ్డి, షబ్బీర్‌అలీ, హార్కలా , జగదీశ్వర్ తదితరులు పాల్గొన్నారు

# భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టం పై అవగాహన సదస్సు

**ప్రజాపక్షం/వీర్నపల్లి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టం 2025 పై అవగాహన సదస్సు బుధవారం రోజున రైతు వేదిక హాల్లో ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా హాజరై చట్టంలోని వివిధ అంశాలను, ప్రయోజనాలను ప్రెజెంటేషన్ ద్వారా రైతులకు, ప్రజలకు క్లుప్తంగా వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధరణి స్థానంలో కొత్త భూమి హక్కుల రికార్డుభూభారతి రాష్ట్ర ప్రభుత్వం అమలులోకి తీసుకు వచ్చిందని తెలిపారు. హక్కుల రికార్డులలో తప్పుల సవరణకు అవకాశం ఉందని, భూముల మ్యాప్ జియో ట్యాగింగ్‌తో పాస్ బుక్కులు జారీ చేస్తామని అన్నారు. పెండింగ్ సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం లభిస్తుందని వెల్లడించారు. వారసత్వంగా వచ్చిన భూములకు మ్యుటేషన్ చేసే ముందు నిర్ణీత కాలంలో విచారణ చేస్తారని, భూమి హక్కులు ఎలా సంక్రమించినా మ్యుటేషన్ చేసి రికార్డులలో నమోదు చేస్తారని, పాసు పుస్తకాలలో భూమి పటం ఉంటుందని స్పష్టం చేశారు. భూ సమస్యల పరిష్కారానికి రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ ఉంటుందని, రిజిస్ట్రేషన్ అనంతరం భూధార్ కార్డులు జారీ చేస్తారని తెలిపారు. ఇంటి స్థలాలకు, ఆబాది, వ్యవసాయేతర భూములకు హక్కులు రికార్డు ఉంటుందని వివరించారు. మోసపూరితంగా హక్కుల రికార్డులు మార్చి ప్రభుత్వం, భూదాన్, అసైన్డ్, ఎండోమెంట్, వర్ఫ్ భూములకు పట్టాలు పొందితే రద్దు చేసే అధికారం ఉంటుందని స్పష్టం చేశారు. భూ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం సరైన ప్రణాళికతో భూ చట్టాన్ని తీసుకువచ్చిందని అన్నారు. గ్రామ రెవిన్యూ రికార్డుల నిర్వహణ ఉంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రాముల నాయక్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భూత శ్రీనివాస్, తహశీల్దార్ ముక్తార్ పాషా, ఇంచార్జి ఎంపిడీవో అబ్దుల్ వాజీద్, రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

## మే 8 లోపు ఆడిట్ నిర్వహణకు దరఖాస్తులు



**ప్రజాపక్షం/పెద్దపల్లిరూరల్:** జిల్లాలోని మున్సిపల్ రికార్డుల ఆడిట్ నిర్వహణకు ఆసక్తి గల ఆడిటర్లు మే 8 లోపు దరఖాస్తులు సమర్పించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలో ఉన్న రామగుండం నగర పాలక సంస్థతో పాటు పెద్దపల్లి ,సుల్తానా బాద్, మంథని మున్సిపాలిటీ లలోని ఏరియా లెవెల్ ఫెడరేషన్, టౌన్ లెవెల్ ఫెడరేషన్ కు సంబంధించిన రికార్డులను ఆడిట్ చేయడానికి ఆసక్తి అర్హత అనుభవం కలిగిన ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని ఆడిటర్లు పూర్తి వివరాలతో పాటు తగిన ధ్రువీకరణ పత్రాలను జతచేస్తూ దరఖాస్తు సమర్పించాలని అదనపు కలెక్టర్ తెలిపారు.

## పేదింట్లో విరబూసిన విద్యా కుసుమం



**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్:** చిగురుమామిడి మండలం ఇందుర్తి గ్రామానికి చెందిన షేక్ హైదర్ మియా కుమారుడు గులాం హుస్సేన్ పెద్ద కుమార్తె అప్సనా సోని,గత ఐదు సంవత్సరాల క్రితం తన తల్లి మరణించినదని కుంగి పోలేదు, తండ్రి దినసరి కూలి అయినప్పటికీ కూతుళ్ళ గురించి అతడికి పట్టింపు చేయలేదని బాధపడలేదు, ఎవరి సపోర్ట్ లేకున్నా, తన అనుకున్న ఆశయం నెరవేర్చే దశలో అన్ని బాధలను దిగమింగుకొని, ఆత్మ విశ్వాసం ముందు అన్ని బలాదూర్ అని నిరూపించింది. ఎస్సెస్సీ ఫలితాలలో పెద్దపల్లి జిల్లా కేంద్రం లోని బాలికల మైనార్టీ గురుకులంలో చదివి 511/600 మార్కులు సాధించింది. వీరికి ఉండేందుకు ఇల్లు కూడా లేని దుస్థితి. నిరుపేద ఇంట్లో విద్యా కుసుమంగా, అయిన వాళ్లు ఆదరించకపోయిన పుట్టెడు దుఃఖాన్ని దిగమింగుకొని ఈచిన్నారి విజయతీరాలకు చేరింది. చిన్నారి అప్సనాను ప్రభుత్వం చేరదీసి ఉన్నత విద్య కోసం కార్పొరేట్ స్థాయి కళాశాలలో సీటు ఇప్పించే విధంగా చొరవ చూపాలని గ్రామస్తులు, స్థానిక ప్రజాప్రతినిధులు కోరుతున్నారు.

## ఎఐటియుసి గుర్తింపు సంఘం ప్రతినిధులతో సమావేశం



**ప్రజాపక్షం/గోదావరిఖని :** గోదావరిఖనిలోని సింగరేణి ఆర్జీ1 ఏరియా జీఎం కార్యాలయంలో గుర్తింపు సంఘం ప్రతినిధులు, వివిధ విభాగాల అధికారులతో జీఎం డి.లలిత్‌కుమార్ అధ్యక్షతన ఏరియా స్థాయి నిర్మాణాత్మక సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. గత సమావేశంలో పరిష్కారం కానివి, ప్రస్తుతం పరిష్కరించాల్సిన సమస్యలు, ఎజెండా అంశాలపై సమావేశంలో చర్చించారు. పలు అంశాలపై చర్చించి నిర్ణయాలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి బ్రాంచి సెక్రటరీ అరెల్లి పోషం, రంగు శ్రీనివాస్, ఉన్నతాధికారులు గోపాల్‌సింగ్, కిరణ్‌బాబు, డివి.రావు, అంబిక, అంజనేయులు, ఏజెంట్స్ చిలుక శ్రీనివాస్, రమేష్, పీవో చంద్రశేఖర్, జితేందర్‌సింగ్, వరప్రసాద్ రవీందర్‌రెడ్డి, హన్మంతరావు, ఎఐటియుసి నాయకులు అశ్విత, మదన్, మహేష్, సురేష్, మల్లిఖార్జున్, సిద్ద మల్ల రాజు పాల్గొన్నారు.

## ఎస్ఎస్‌సి 2025 ఫలితాల్లో 100% ఉత్తీర్ణత




**ప్రజాపక్షం/పెద్దపల్లి టౌన్ :** బుధవారం రోజున ప్రకటించిన 10 వ తరగతి 2025 ఫలితాల్లో పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్ కి చెందిన ఉప్పు వైష్ణవి 572, బొజ్జ అక్షర 557, బొంకూరి విష్ణ 542, మారం శ్రావ్య 542, శిఫానా అంజుమ్ 537, చింతల లక్ష్మి శ్రీ 535, గంట సందీప్ 534, గాండ్ల అనురాగ్ 512, కంచి శివ సాయి 504 మార్కులు సాధించిడమే కాకుండా 100% ఉత్తీర్ణత సాధించినట్లు గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఒక్కొక్క విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తూ, ఒక పటిష్టమైన ప్రణాళికతో, నిరంతరం వివిధ పరీక్షలు నిర్వహిస్తూ విద్యార్థులను పరీక్షలకు సన్నద్ధం చేయడం మూలంగానే ఈ రోజు అద్భుత ఫలితాలను సాధించడం సాధ్యమైందని అన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినీ విద్యార్థులను, నిరంతరం విద్యార్థుల పురోగతిని పర్యవేక్షిస్తూ ఉత్తమ ఫలితాలు సాధించేలా కృషి చేసిన ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్, ప్రిన్సిపాల్ విజయ్, ఉపాధ్యాయులు రజియుద్దీన్, మహేష్, సృజన, రిజ్వాన్,లింగేశ్వర్ పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్ళు వేగవంతం చేయాలి



**ప్రజాపక్షం / చందుర్తి :** లారీలు , గన్నీ సంచులు కొరత లేకుండా చూసి ధాన్యం కొనుగోళ్ళు వేగవంతం చేయాలని చందుర్తి మండల రైతు సంక్షేమ సంఘం మాజీ మండల అధ్యక్షులు చిలుక పెంటయ్య అధికారులను కోరారు.ధాన్యం కొనుగోలు లో జరుగుతున్న అవినీతి పై బుధవారం స్థానిక తహసిల్దార్ తో చర్చించామన్నారు.కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లులకు తరలించే క్రమం లో లారీ డ్రైవర్లు రైతుల వద్ద నుండి ఒక్కో సంచికి ఒక రూపాయి నుండి రెండు రూపాయల వరకు వసూలు చేస్తున్నారని ఆవేదన చెందారు. లారీ డ్రైవర్లు ఈ పద్ధతి మానుకోక పోతే రైతులతో కలిసి మండల కేంద్రం లో పెద్ద నిరసన తెలుపుతామని, సోమవారం ప్రజావాణిలో కలెక్టర్ ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో రైతులు పాల్గొన్నారు.

## ‘యూనివర్సల్ ’ ప్రభంజనం

**ప్రజాపక్షం/పాలకుర్తి :** పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం ఘన్‌శ్యామ్‌దాస్‌నగర్‌లోని యూనివర్సల్ ఐఐటీ ఫౌండేషన్ ఉన్నత పాఠశాల విద్యార్థులు పదో తరగతి ఫలితాల్లో ప్రభంజనం సృష్టించారు. ఈ పాఠశాలలో 70 మంది విద్యార్థులు 500 మార్కులకుపైగా సాధించారు. ఎండి.నోమన్ 588 మార్కులు సాధించి మండలంలోనే ప్రథమ స్థానంలో నిలిచారు. ఎన్.అనన్య 583, ఇ.రోషిణి 581, బి.అక్షిత 580 మార్కులు సాధించి ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంటు మహ్మద్ ఇస్మాయిల్, సయ్యద్ అఫ్జల్‌లు అభినందించారు.

## మాజీ కార్పొరేటర్ సతీష్‌కుమార్‌కు సన్మానం

**ప్రజాపక్షం/గోదావరిఖని:** గోదావరిఖని పట్టణంలో జగద్గురు శ్రీమద్విరాట్ శ్రీవీరబ్రహ్మేంద్రస్వాముల వారి 332వ ఆరాధన, తృతీయ భజన సప్తాహ మహోత్సవాలు బుధవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా పూజల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న రామగుండం నగర 20వ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ కన్నూరి సతీష్‌కుమార్‌ను ఆలయ కమిటీ సభ్యులు ఎం.భాస్కర్, కె.ప్రభాకర్, ఎం.శ్రీధర్, కె.సుధాకర్, జి.రవీంద్రచారి, వెంకటాచార్యులు శాలువాతో సన్మానించారు.

## పదిలో సత్తా చాటిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు

**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు పది ఫలితాల్లో సత్తా చాటాయి. బుధవారం ఎస్ఎస్సి ఫలితాలు విడుదల కాగా, ఈ ఫలితాల్లో ముత్తారం మండలంలో 8 ప్రభుత్వ పాఠశాలల తోపాటు ఒక ప్రైవేట్ పాఠశాలలోని మొత్తం 183 విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు వ్రాయగా, 177 మంది విద్యార్థులతో 97 శాతం ఉత్తీర్ణులయ్యారు. వీరిలో ముత్తారం కెజిబివికి చెందిన కె.శ్రీవైష్ణవి 557 మార్కులు, టి.సహస్ర 555 మార్కులు, దరియాపూర్ మోడల్ స్కూల్కు చెందిన ఎల్.స్వాతి 547 మార్కులు, ముత్తారం జడిహెచ్ ఎస్కు చెందిన ఎం. ఇంద్రాణి 529, లక్కారం జడ్పిహెచ్ఎస్ చెందిన ఎ.సంయయిక్త 521, ఓడేదు జడ్పిహెచ్ఎస్కు చెందిన ఎం.చైతన్య 520, అడవీ శ్రీరాంపూర్ జడ్పిహెచ్ఎస్కు చెందిన ఎన్.రాంచరణ్ 509 మార్కులు సాధించారు.

## ఉపాధి హామీ కూలీకి గాయాలు

**ప్రజాపక్షం/ముత్తారం:** ముత్తారం మండలంలోని హరిపురం గ్రామానికి చెందిన ఉపాధి హామీ కూలీ పిల్లి ఓదెలుకు బుధవారం గాయాలయ్యాయి. ఉపాధి హామీ పనులు నిర్వహిస్తుండగా,ప్రమాదవశాత్తు గడ్డపార తగిలికి కాలుకు గాయమైంది. తోటి కూలీలు గమనించి, అతన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించి,చికిత్స అందించారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు

**ప్రజాపక్షం/ముత్తారం :** ముత్తారం మండలంలోని ధర్యపూర్ గ్రామానికి చెందిన దొడ్ల స్వరూప కుమార్ కూతురు శ్రావణి విక్రమ్ వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు,ముత్తారం మండల మాజీ జెడ్పిటిసి చొప్పరి సదానందం వారి వెంటమండల యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బక్కతట్ల వినీత్,దర్యాపూర్ గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు రాపల్లి రాజయ్య,సింగిల్ విండో డైరెక్టర్ కొంకటి మల్లయ్య,కల్వచర్ల సమ్మయ్య,కందునూరి తిరుపతి, కలవేన చేరాలు,రాజ్ కుమార్, సతీష్ పాల్గొన్నారు.

## మాలలు వేస్తున్న రామగుండం ఎమ్మెల్యే మక్కన్‌సింగ్

**ప్రజాపక్షం/గోదావరిఖని :** గోదావరిఖని పట్టణంలోని 33వ డివిజన్‌లో స్థానిక నాయకులు బండి రాము ఆధ్వర్యంలో పరుశురాముడి జయంతి ఉత్సవాలను బుధవారం ఘనంగా నిర్వహించారు. రామగుండం ఎమ్మెల్యే మక్కన్‌సింగ్ పాల్గొని పరుశురాముడి విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రామగుండం నగర అధ్యక్షుడు బొంతల రాజేష్, నాయకులు ముస్తాఫా, పెద్దెల్లి ప్రకాష్, ఉదయ్‌రాజ్, కాలనీవాసులు పాల్గొన్నారు.

# పది తరగతి ఫలితాలలో ఆదర్శ పాఠశాల విద్యార్థుల ప్రభంజనం

**ప్రజాపక్షం/గొల్లపల్లి :** రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన పదో తరగతి ఫలితాలలో, జగిత్యాల జిల్లా లోని గొల్ల పల్లి మండల కేంద్రలో గల ఆదర్శ పాఠశాలలో పదోవ తరగతి విద్యార్థులు మండల జిల్లా, రాష్ట్రస్థాయిలో వివిధ ర్యాంకులను సొంతం చేసుకున్నారాని ప్రిన్స్ పాల్ సుంకరి రవి తెలిపారు.పాఠశాలలో 99 మంది విద్యార్థులు పరీక్ష వ్రాయగా 46 మంది విద్యార్థులు 500 కంటే ఎక్కువ మార్కులు సాధించి విద్యార్థులు ఎనగందుల వర్షిని 586/600, సట్టా అక్షిత 566,/600, జాసియా బేగం 560/600 అనిశ్విక్ 555/600, సైయిడ్ల శ్రేష్ట 553/600 రాష్ట్ర స్థాయి మార్కులు సాధించారు.విద్యార్థులు 100% ఉత్తీర్ణతో పాటు ఆదర్శ పాఠశాల ప్రఖ్యాతిని రాష్ట్రస్థాయిలో ప్రభంజనం సృష్టిం చారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సుంకరి రవి మాట్లాడుతూ ప్రణాళిక బద్ధమైన పర్యవేక్షణ, అంకితభా వంతో పనిచేసే ఉపాధ్యాయ బృందం, ప్రత్యేక తరగతుల నిర్వ హణ, సమయానికి అనుకూలంగా విద్యార్థులకు తగిన విధంగా మోటివేషన్ కల్పించడం ద్వారా, 100% ఫలితాలు సాధించడమే కాకుండా రాష్ట్ర స్థాయి మార్కు సాధించిన విద్యార్థులకు,వారి తల్లిదం డ్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ ఫలితాలు ప్రభుత్వ స్కూళ్లపై తల్లిదండ్రులకు మంచి నమ్మకం కలిగిస్తుందని ఆశ భావం వ్యక్తం చేశారు. అత్యున్నత మార్కులు సాధించిన విద్యార్థులను వారి తల్లిదండ్రు లను పాఠశాల ఆవరణంలో ప్రిన్సిపాల్ సుంకరి రవి ఘనంగా సన్మానించారు.




## పది ఫలితాలలో వేదం విద్యార్థుల ప్రభంజనం

**ప్రజాపక్షం/కరీంనగర్:** ఎస్ఎస్‌సి ఫలితాలలో కరీంనగర్‌లోని రాంనగర్‌లో గల వేదం స్కూల్ విధ్యార్థులు విజయ దుందుబి మ్రోగించారు. పదిలో జిపిఏ అయినా గ్రేడ్ పాయింట్స్ అయినా తమకు సాటి లేదని వేదం విధ్యార్థుల ఫలితాలే నిరూపిస్తున్నాయని పాఠశాల కరెస్పాండెంట్ బొమ్మ శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. పదవ తరగతి ఫలితాలలో పవన్ కళ్యాణ్ 553 మార్కులు సాధించారు. 500కు పైగా సాధించిన విధ్యార్థుల్లో రాహుల్, నాగభవాని, మణి తేజ, చరణ్ తేజ, భగత్‌లను ప్రత్యేకంగా అభినందించారు. విధ్యా ర్థుల కృషి పట్టుదల, తల్లిదండ్రుల ప్రోత్సాహం, ఉపాధ్యాయుల ప్రత్యేక శిక్షణ ఈ ఫలితాలకు నిదర్శనమని పేర్కొన్నారు. గత 13 సంవత్సరాలుగా 100 శాతం విజయాలు సాధిస్తుండడం గర్వకార ణమన్నారు.

## మూర్మూర్‌లో పౌరహక్కుల దినోత్సవం

**ప్రజాపక్షం/అంతర్గాం:** పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం మూర్మూర్ గ్రామంలో పౌరహక్కుల దినోత్సవాన్ని అధికారులు బుధ వారం నిర్వహించారు. పౌర హక్కుల గురించి ప్రజలకు రెవెన్యూ, పోలీసు అధికారులు వివ రించారు. కాగా, గత కొన్నిరోజులుగా మండ లంలోని గ్రామాల్లో పౌరహక్కుల దినోత్సవాన్ని మొక్కుబడిగా నిర్వహిస్తున్నారని దీనివల్ల ప్రభుత్వ లక్ష్యం నేరవెరకపోవడంతోపాటు ప్రజల్లో చైతన్యం కలగడంలేదని అఖిల భారత అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ఉపాధ్య క్షులు ఇండిబెల్లి రవీందర్‌కుమార్ అన్నారు. ఇప్పటికైన ప్రభుత్వం నిర్ధేశించిన ఈ కార్యక్ర మాన్ని సక్రమంగా జరిపించాలని కోరుతూ అంతర్గాం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేసి నట్లు ఆయన తెలిపారు.

## పదిలో వందశాతం ఉత్తీర్ణత

**ప్రజాపక్షం/జగిత్యాలటౌన్‌:** ప్రభుత్వం ప్రకటించిన పదవ తరగతి ఫలితాలలో జగిత్యాల జిల్లా బుగ్గారం మండలంలోని అన్ని పాఠశాలలకు చెందిన 126 మంది విద్యార్థులు 100శాతం ఫలితాలు సాధించినట్లు మండల విద్యాధికారి వెంకటేశ్వర్లు తెలిపారు. యశ్వం త్‌రావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన జె.చరని 540 మార్కులతో మండల టాపరుగా నిలి చింది. బుగ్గారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన కె. ఐశ్వర్య 539 మార్కులతో, వెలుగొండ ఉన్నత పాఠశాలకు చెందిన డి.సౌజన్య 539 మార్కు లతో రెండవ టాపర్లుగా నిలిచారు. షకల్ల ఉన్నత పాఠ శాలలో శ్రీశాంత్ 524 మార్కులు, గోపులాపూర్ ఉన్నత పాఠశాలలో అమూల్య 510 మార్కులు, గ్లోబల్ హైస్కూల్లో మణీంద్ర 511 మార్కులు, మద్దునూర్ ఉన్నత పాఠశాలలో తిరుమల 504 మార్కులు, సిరి కొండ ఉన్నత పాఠశాలలో అభిరామ్ 473 మార్కులతో ఆయా పాఠశాలల్లో టాపర్లుగా నిలిచారు. వెలుగొండ ఉన్నత పాఠశాలలో 18 మంది విద్యార్థులకు గాను 9 మంది విద్యార్థులు 500 పైగా మార్కులు సాధించారు. 100శాతం ఫలితాలు సాధించిన పాఠశాలల ప్రదానో పాధ్యాయులను ఉపాధ్యాయ బృందాన్ని విద్యార్థులను మండల విద్యాధికారి వెంకటేశ్వర్లు, కాంప్లెక్స్ ప్రధానో పాధ్యాయులు మోహన్‌రెడ్డి అభినందించారు.

## రాష్ట్రస్థాయి మార్కులతో 'వివేకానంద' విద్యార్థుల విజయకేతనం

**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:** కరీంనగర్‌లోని భగత్‌నగర్ వివే కానంద విద్యానికేతన్ విధ్యాసంస్థల విధ్యార్థులు ఎస్ఎస్‌సి ఫలితా లలో రాష్ట్రస్థాయి మార్కులతో అత్యుత్తమ ప్రతిభను కనబరిచారు. గర్రెపల్లి దేవ (587) రాష్ట్రస్థాయి మార్కులను సాధించగా పరీక్ష లకు హాజరైన 50 మంది విధ్యార్థులలో 31 మంది 62 శాతం విధ్యార్థులు 500 పైగా మార్కులను సాధించారు. ఫలితాలు సాధిం చిన విధ్యార్థులను విద్యాసంస్థల చైర్మన్ సొగాని కొమురయ్య అభి నందించారు. విధ్యార్థులు రాష్ట్రస్థాయి మార్కులు సాధించడం హర్షణీయని ప్రశంసించారు. వివేకానంద విద్యాసంస్థలు విధ్యా ర్థుల ప్రగతి ధ్యేయంగా అత్యుత్తమ విద్యా ప్రణాళికతో, విలువలతో కూడిన విద్యను అందిస్తుందన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మిథున్ జె మిస్త్రి, వైస్ ప్రిన్సిపాల్ సాగర్, ఏవో తుంగాని సంపత్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విధ్యార్థులు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీల వేతనాలలో కోత విధిస్తే సహించేది లేదు

**ప్రజాపక్షం/ముత్తారం :** ముత్తారం మండలం హరిపురం గ్రామంలో జరుగుచున్న ఉపాధ హామీ పని ప్రదేశాలను సందర్శించి కూలీల సమస్యలను తెలుసుకోవడం జరిగింది.ఈ సందర్భంగా బూడిద గణేష్ మాట్లాడుతూ.. ఉపాది కూలీలు అడవిలోని గుట్టపైన బండ రాళ్ల మధ్యన పనిచేస్తున్నారని అధికారులు పెట్టే కొలతల ప్రకారం కూలీలు పనిచేయలేక పోతున్నారని కూలి గిట్టుబాటు కావడం లేదని



ఆవేదన వ్యక్తం చేశారు.మండల స్థాయి ఉపాధి హామీ అధికారులు కూలీల వేతనాలలో కోతల విధిస్తున్నారని శ్రమను నమ్ముకొని రెక్కలను ముక్కలుగా చేసి ఎర్రటి ఎండలో బండరాల మధ్య శ్రమిస్తున్న కష్టజీవుల వేతనా లలో కోత విధిస్తే సహించేది లేదని అధికారులను హెచ్చ రించారు.అలాగే చెరువులలో పూడికతీత పనులను చేప ట్టాలని కూలీలకు రోజువారి వేతనం 600 రూపాయలు ఇచ్చి పని దినాలు 200 రోజులు పెంచి కొలతలను తగ్గించి ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం గ్రామ అధ్యక్షుడు కుమార్ తో పాటు ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

## పది ఫలితాలలో మెరిసిన పారడైస్ విద్యార్థులు

**ప్రజాపక్షం/కొత్తపల్లి:** రాష్ట్ర ప్రభుత్వం బుధవారం ప్రకటించిన పదో తరగతి ఫలితాలలో రేకుర్తిలోని పారడైజ్ విధ్యార్థులు అద్భుత ఫలితాలు సాధించినట్లు పాఠశాల చైర్మన్ డాక్టర్ పి.ఫాతిమా రెడ్డి తెలిపారు. పాఠశాల విధ్యార్థులు జి.లాస్య 579, ఎండి షాజహాద్ 572, వి.అజయ్ 569, ఎస్‌డి యాసిన్ 565, కె.చతుర 564, మున్నజా 563, ఎ.రిత్విక 562, పి.శ్రీమాన్ రెడ్డి 560 తదితరులు అత్యధిక మార్కులు సాధించినట్లు తెలిపారు. పాఠశాలలో నిర్వ హించిన అభినందన కార్యక్రమంలో విధ్యార్థులను, తల్లిదండ్రు లను ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. నిరంతర పర్యవేక్షణ, చక్కటి పాఠ్యప్రణాళిక ఉత్తమ విద్యాబోధనతో ఇంతటి ఘన విజయం సాధ్యమైందన్నారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ సీఈవో ఉమాకాంత్, ప్రిన్సిపాల్ టి.వసంత, వైస ప్రిన్సిపాల్ మధు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విధ్యార్థులు పాల్గొన్నారు.

## రామగుండంలో ఎల్లమ్మ బోనాలు

**ప్రజాపక్షం/రామగుండం :** ఆబాది రామ గుండం గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో శ్రీరేణుక ఎల్లమ్మ బోనాల పండుగను గౌడ కుల స్తులు ఘనంగా జరుపుకున్నారు. మహిళలు బోనాలను ఎత్తుకొని అమ్మవారి గుడి వద్దకు ఊరేగింపుగా బయలుదేరి వచ్చారు. ఈ సంద ర్భంగా డప్పుచప్పుళ్లు, కళాకారుల నృత్యాలు అందరిని ఆకట్టుకున్నాయి. రామగుండం ఎమ్మెల్యే మక్కన్‌సింగ్ సతీమణి మనాలి ఠాకూర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అమ్మ వారికి బోనం సమర్పించి మొక్కులు చెల్లించుకు న్నారు. గౌడ సంఘం నాయకులు బందారపు బుగ్గరాములుగౌడ్, గోపగోని వెంకట్రాములు గౌడ్, బందారపు మల్లిఖార్జున్‌గౌడ్, సింగం సత్త య్యగౌడ్, గౌడ సంఘం అధ్యక్షులు గున్నాల క్రిష్ణమూర్తిలు పాల్గొన్నారు.

## అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం

**ప్రజాపక్షం/ముత్తారం :** అసాంఘిక కార్యకలా పాలకు ఉక్కుపాద మోపుతామని, అక్రమ దందాలు, అసాంఘిక కార్యకలాపాలపై పోలీసు లకు ప్రజల సమాచారం అందించాలని ముత్తారం ఎస్ఐ గోపతి నరేష్ అన్నారు. మండ లంలోని అడవి శ్రీరాంపూర్ గ్రామంలో బుధ



వారం కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాంను నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత గంజాయి మత్తు పదార్థాలకు బానిసలుగా మారి భవి ష్యత్తు చిత్తు చేసుకోవద్దని సూచించారు. గంజాయిపై ఎలాంటి సమాచారం ఉన్న పో లీసులకు తెలియజేయా లని అన్నారు. సైబర్ నేరాల పట్ల ప్రతీ ఒక్కరూ అవగా హన, అప్రమత్తంగా ఉండాలని, ఎవరైనా సైబర్ నేరా లకు గురైతే వెంటనే 1930 నెంబర్ సంప్రదించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమ, నిబంధ నలు పాటిస్తూ రోడ్డు ప్రమాదాల రహిత సమాజంలో భాగస్వామ్యులు కావాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కరీంనగర్ జిల్లాలో భారీగా తహసీల్దార్ల బదిలీలు

**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:** కరీంనగర్ జిల్లా రెవెన్యూ శాఖలో ఎట్టకేలకు భారీగా తహసీల్దార్ల బదిలీలు జరిగాయి. ఏకకా లంగా 14 మంది తహసీల్దార్లను బదిలీ చేస్తూ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఉత్తర్వులు జారీ చేశారు. కొత్తపల్లి తహసీల్దార్‌గా పనిచే స్తున్న ఎన్.రాజేష్ కరీంనగర్ రూరల్‌కు, కె.విజయ్‌కుమార్‌ను తిమ్మాపూర్ నుంచి మానకొండూర్‌కు, ఇక్కడ పనిచేస్తున్న బి.రాజే శ్వరిని రామడుగుకు బదిలీ చేశారు. ఆర్.వెంకటలక్ష్మి ని రామ డుగు నుంచి కొత్తపల్లికి, సిహెచ్.రాజు కరీంనగర్ రూరల్ నుంచి జమ్మికుంటకు, అక్కడ పనిచేస్తున్న జి.రమేష్‌బాబు శంకరప ట్నంకు, బి.భాస్కర్ శంకరపట్నం నుంచి హుజురాబాద్ ఆర్డీవో కార్యాలయానికి, ఇక్కడ పనిచేస్తున్న కె.శ్రీనివాస్ రెడ్డిని తిమ్మాపూ ర్‌కు బదిలీ చేశారు. జె.నరేందర్ కరీంనగర్ అర్బన్ నుంచి గన్నేరు వరం, అక్కడ విధులు నిర్వహిస్తున్న ఇ.నరేందర్‌ను కరీంనగర్ అర్బన్‌కు, జి.మంజుల సైదాపూర్ నుంచి వీణవంకకు, ఇక్కడ పని చేస్తున్న జి.శ్రీనివాస్‌ను సైదాపూర్‌కు బదిలీ చేస్తూ ఉత్తర్వులి చ్చారు., కలెక్టరేట్ సి.సెక్షన్ సూపరిండెంట్‌గా విధులు నిర్వహి స్తున్న ఎం.కాళీచరణ్ జి.సెక్షన్ సూపరింటెండెంట్‌గా, అక్కడ విధులు నిర్వహిస్తున్న ఎస్.శివాని సి సెక్షన్ సూపరిండెంట్‌గా బదిలీ చేశారు.

## చిన్నారిని ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు

**ప్రజాపక్షం/ముత్తారం:** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని అడవి శ్రీరాంపూర్ కాంగ్రెస్ యూత్ గ్రామ శాఖ అధ్యక్షుడు వీర గోని అజయ్ అర్చన కూతురు శ్రేయాన్సీ కర్ణ వేదన మహోత్సవ వేడుకలు బుధవారం నిర్వ హించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథు లుగా కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు, మాజీ జెడ్పిటిసి సభ్యులు చొప్పరి సదానందం, ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొడ్డ బాలాజీ,జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు మద్దెల రాజయ్య పాల్గొని చిన్నా రిని ఆశీర్వదించారు. వారి వెంట ముత్తారం వాజిద్ పాషా, గీతారాణి, లక్కం ప్రభా కర్,డాక్టర్ రామ్ రాజయ్య,ఆకోజ్ అశోక్, సదయ్య, రాజు తో పాటు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల శాతాన్ని తగ్గించాలి

**ప్రజాపక్షం/గోదావరిఖని :** రామగుండం పోలీస్ కమీ షనరేట్ కార్యాలయంలో పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పోలీస్ అధికారులతో రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝూ బుధవారం నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ గతంలో జరి గిన రోడ్డు ప్రమాదాల సంఖ్య తగ్గించి ప్రజల ప్రాణాలు కాపాడేందుకు ప్రమాదాల నివారణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. రోడ్డు సేఫ్టీ విభాగంతో కలిసి పనిచేయాలని, ప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుర్తించి కారణాలను విశ్లేషించి నివారణ చర్యలు తీసు కోవాలన్నారు. ఇందుకోసం విలేజ్, టౌన్ సేఫ్టీ కమిటీ లను ఏర్పాటు చేయాలన్నారు. రాత్రి సమయాల్లో నిరం తరం పెట్రోలింగ్ చేపట్టి చోరీలను నియంత్రించాల న్నారు.

బాధితులకు పోలీస్‌పై నమ్మకం, భరోసా కలిగించే విధంగా విధులు నిర్వహించాలన్నారు. పోలీస్‌శాఖ ప్రతిష్టకు భంగం కలిగించే విధంగా ప్రవర్తించినట్లయితే శాఖపరమైన చర్యలు తప్పవన్నారు. ఈ సమావేశంలో డీసీపీలు ఎ.భాస్కర్, కరాణాకర్, సి.రాజు, ఏసీపీలు రాఘవేంద్రరావు, ఆర్.ప్రకాష్, జి.కృష్ణ, వెంకటేశ్వర్లు, రవికుమార్, నరసింహులు, మల్లారెడ్డి, ప్రతాప్, ఏవో శ్రీనివాస్, సీఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.